డబ్బు పై నిర్లక్ష్యం

కౌలాలంపూర్, నవంబర్ 9

గత 6 నెలలలోగా ఇక్కడ నిర్వహింపబడే లాటరీలలో బహుమతులు గెల్చిన వారు రు. 750 వేల మేరకు తమకు వచ్చిన బహుమతుల నీసుకోలేదు వారు తమకు ఈ బహుమతులు వచ్చినవి లేనిది తెలుసుకొనే శ్రద్ధతైనా కనబర్చలేదు.

మాయ నాంఘిక సంక్షేమ బోర్డు ప్రతినెలా లాటరీల ద్వారా తన పథకాలకై డబ్బు ప్రోగు చేస్తుంది. ఈ విధంగా క్లెయిము చేయ బడని డబ్బు ఈ బోర్డు యొక్క ఖాతాలో జమ కట్ట బడుతుంది.

స్థాపిత 1925 [illegible] 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

101152

హైదరాబాద్‌లో క్యాలెండర్ల ఉత్తమ ముద్రణ

కొత్తడిజైనులలో ఎఫ్.ఎల్ క్యాలెండర్లు, సరసమైన ధరలు, ఫ్రీ డెలివరీ

14×10	రూ 180	1000	తేదీవారి పాన్లు
14×10	రూ 150	1000	క్యాలెండర్లపైనే తేదీల ముద్రణ
20×15	రూ 290	1000	తేదీవారి పాన్లు
20×15	రూ 250	1000	క్యాలెండర్లపైనే తేదీల ముద్రణ

నారాయణ్ అండ్ కో

క్యాలెండర్ల సూన్యు ఫాక్చరర్స్ ముద్రణదార్లు

పాతకబూతర్ ఖానా, హుస్సేనీఆలం, హైదరాబాద్-2.

సంపుటి: 13 సంచిక: 278 :: హైదరాబాద్, 10-11-1961 గురువారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

అమెరికా అధ్యక్షపదవికి పోటీలో నిక్సన్‌పై కెన్నడీ గెలుపు

క్రుశ్చేవ్‌తో చర్చలకు సిద్ధమేననీ, ఫార్మోజా బెర్లిన్ సమస్యలపై విధానం మారదనీ ప్రకటన

టోక్యోలో ఏర్ మార్షల్ ముఖర్జీ మృతి

చిన్న మాంసఖండం వాయునాళంలో అడ్డుకొన్నందున భారత వైమానిక దళాధిపతి మరణం

న్యూఢిల్లీ, నవంబరు 9

భారత వైమానిక దళాధిపతి ఏర్ మార్షల్ ముఖర్జీ గత రాత్రి 11 గంటలకు టోకియోలో ఒక హోటల్‌లో అకస్మాత్తుగా మరణించారు. విందు భోజనంలో ఆయన తీసుకున్న ఒక మాంసఖండం ఆహారనాళంద్వారా కాకుండా వాయునాళం ద్వారా లోన ప్రవేశించినందున ఊపిరాడక ఆయన మరణించారు,

వచ్చేయేడు జెట్ విమాన సర్వీసు ప్రారంభించే ఏర్పాట్లమీద ముఖర్జీ నిన్న ఇండియా బోయింగ్ విమానం "అన్నపూర్ణ"లో టోకియో చేరారు. రాత్రి ఒక పెద్ద హోటల్‌లో భారత రక్షణ ఉత్పత్తుల కంట్రోలర్ జనరల్ శ్రీ ఆర్ అడ్మిరల్ దయాశంకర్ ఆయన గౌరవార్థం చేసిన విందులో భుజించిన ఒక మాంస ఖండం వాయు నాళంలో తట్టుకొని ఆయన మృతికి కారణమైంది. జపాన్‌లోని భారత రాయబారి శ్రీ లార్జీమల్ హోత్రా ఆ రాత్రి హోటల్ కు వచ్చేసరికే ముఖర్జీ చనిపోయారు.

ఈవేళ భారత రాయబార కార్యాలయం ఒక సంతాపప్రకటన వెలువరించింది.

ఆయన అసలు యీనెల 12 వరకు టోకియోలో ఉండి ప్రముఖుల్ని కలుసుకోవాల్సి ఉంది.

సానుభూతి సందేశాలు

విషాదవార్త వినగానే రాష్ట్రపతి డా॥ ప్రసాద్, ప్రధాని శ్రీ నెహ్రూ ముఖర్జీ గృహానికి వెళ్ళి భార్య శారదాముఖర్జీని పరామర్శించారు.

ఆయన మరణంపట్ల సానుతాపము తెలుపుతూ భారత ప్రభుత్వం ఉప రక్షణ మంత్రులు శ్రీ కొత్త రఘురామయ్య, సర్దార్ సురజిత్‌సింగ్ మజీదియాలు, సైనికప్రధాని జనరల్ కె. ఎస్. తిమ్మయ్య, నౌకాదళ ప్రధాని వైస్ అడ్మిరల్ కటారి, మంత్రిమండలి సైనిక వ్యవహారాల కార్యదర్శి బ్రిగేడియర్ హెచ్. కె. సిఖాన్‌లు శ్రీమతి శారదా ముఖర్జీకి తమసంతాపసందేశాలు అందజేశారు. అస్సాం గవర్నర్ జనరల్ ఎస్. ఎం. శ్రీనగేశ్ కూడా సంతాప ప్రకటన చేశారు.

ముఖర్జీ గౌరవార్థం సైనిక, నౌకా వైమానిక దళ ప్రధాన కార్యాలయాలు, దేశంలోని వైమానిక దళ సంస్థలు, ఇంటర్ సర్వీసు సంస్థలు యీవేళ మూసివేయబడ్డాయి, వెల్లింగ్టన్‌లోని రక్షణదళాల సిబ్బంది కళాశాల ఇంకా ఇటువంటి ఇతర సంస్థలుకూడా యీవేళ మూసివేయబడ్డాయి. పతాకాలు అవనతం చేయబడ్డాయి.

గతరాత్రి ఆకస్మాత్తుగా టోకియోలో మరణించిన భారత విమానదళాధిపతి ఎయిర్ మార్షల్ ఎస్. ముఖర్జీ మృతికి సంతాప సూచకంగా బెంగుళూరులోని రక్షణసంస్థలు నేడు మూసివేయబడినవి. రక్షణశాఖ నిర్వహించే హిందూస్తాన్ విమాన నిర్మాణఫ్యాక్టరీ కూడ భోజన విరామానంతరం మూసివేయబడినది.

భారతప్రభుత్వం నల్లబార్డర్‌తో ఒక అసాధారణ గెజెట్ ప్రచురణ ద్వారా ముఖర్జీమరణానికి సంతాపం తెలిపింది.

హైద్రాబాదు కార్పొరేషన్ సంతాపం

ఆంధ్రప్రదేశ్ రాజధాని హైద్రాబాదులో ఈవేళ నగర కార్పొరేషన్ సమావేశమందు ఏర్ మార్షల్ ముఖర్జీ హఠాన్మృతి పట్ల సంతాప తీర్మానం కావించబడింది. మేయర్ శ్రీదుసాజ్ తీర్మానం ప్రతిపాదించారు. కార్పొరేషన్ సభ్యులు రెండు నిమిషాలు నిలబడి మౌన ప్రార్థన జరిపారు.

టోకియో నుండి విమానంలో మృదేహం పంపబడుతున్న వైనం

ఆయన మృతదేహం భారతరాయబారి ఇంట సలాంఛనాలతో ఉంచబడినప్పుడు చాలమంది సందర్శించారు. నేటిరాత్రి టోకియో నుండి విమానములో ఆయన మృతదేహాన్ని భారత దేశానికి పంపిస్తున్నారు.

ఈరాత్రి 8-15కు బయలు దేరిన ఆ విమానంలో రేపు మధ్యాహ్నము 2-30 లకు మృతదేహము ఢిల్లీకి చేరుతుంది. ఆయన తలిదండ్రులు, భార్య కళేబరాన్ని స్వీకరిస్తారు.

శుక్రవారముబాడు అంత్యక్రియలు ఏర్పాటు చేయబడ్డాయి.

జీవిత సంగ్రహం

భారతీయ వైమానిక దళంపై 1954 ఏప్రిల్ 1వ తేదీన ఏర్ మార్షల్ ముఖర్జీ ఆధిపత్యం వహించారు. ఒక భారతీయ అధికారు మన వైమానిక దళంపై ఆధిపత్యం వహించడం అదే ప్రథమం. ఆయన ఛదవీ కాలంలో భారతీయ వైమానిక దళం పూర్తి జెట్ విమాన దళంగా రూపొందింది. 1955 జులై 22నుంచి ఆయన సైనిక శాఖాధిపతుల కమిటీకి అధ్యక్షులుగా ఉన్నారు.

ఏర్ మార్షల్ ముఖర్జీ కలకత్తాలో 1911 మార్చి 6వ తేదీన జన్మించారు కలకత్తాలో చిన్న తరగతులు చదివి, వైద్యవిద్యాభ్యాసం చేసే ఉద్దేశంతో తలిదండ్రులతో కలిసి 1929లో ఇంగ్లండుకు బయలుదేరారు. ఆయన ఇంగ్లండుకు చేరుకున్న కొద్దికాలానికే భారతీయులమకూడా తొలిసారిగా వైమానికదళంలో చేర్చుకుంటామని, నాటి భారత ప్రభుత్వం ఒకప్రకటన చేసింది ఆయన క్రాన్వెల్‌లోని రాయల్ ఏర్ ఫోర్సు కళాశాలలో పోటీ పరీక్షకు హాజరై సెలక్టు అయినతర్వాత 2వ్వ శిక్షణపొంది 1932 లో విమాన చోదకుడుగా ఉత్తీర్ణుడై వైమానిక దళంలో చేరాడు. ఆయన అనేక వోదాల్లో పది సంవత్సరాలు పని చేసిన పిమ్మట క్వెట్టాలోని సిబ్బంది కళాశాలలో పట్టభద్రులైనతరువాత రాయల్ వైమానికదళంలో నియమితులై, 1942లో సికింద్రాబాద్ స్థావరంలోనూ, ఆతరువాత తిరుచిరాపల్లి స్థావరంలోనూ వున్నారు. 1948 ఆగస్టులో ఆయన కోహాట్ వద్ద వైమానికదళ కేంద్రం ప్రథమ భారతీయ అధిపతిగా నియమించబడ్డారు. 1946లో వైమానిక ప్రధానకార్యాలయంలో గ్రూప్ కాప్టన్ హోదాలో ఆయన శిక్షణ శాఖ డైరెక్టరయ్యారు. స్వాతంత్ర్య సిద్ధి అనంతరం, వైమానికదళం ఒక ప్రత్యేకశాఖగా యేర్పడిన అనంతరం వైమానికదళ ప్రధానకార్యాలయంలో వైమానికసిబ్బంది ఉపప్రధానిగా నియమితులయ్యారు. కొద్దికాలం తరువాత, ఎయిర్ వైస్ మార్షల్ హోదా పొందారు. ఇంపీరియల్ డిఫెన్సు కాలేజీలో శిక్షణపొందడానికి 1958లో ఆయన యునైటెడ్ కింగ్‌డమ్ వెళ్ళారు. అక్కడినుంచి తిరిగి వచ్చిన తరువాత 1954 ఏప్రిల్ 1వ తేదీన వైమానికసిబ్బంది ప్రధానిగా నియమించబడ్డారు. నాలుగు సంవత్సరాలపాటు వైమానికసిబ్బంది ప్రధానిగా పనిచేసిన అనంతరం, 1958లో ఆయన పదవీకాల పరిమితిని మరో నాలుగు సంవత్సరాలపాటు పొడిగించారు.

ఆయన భార్య శ్రీమతి శారద, (ఈమె శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు బంధువుకూడా) వారికి సంజీవ్ అనే పేరుగల ఒకడే కుమారుడున్నాడు.

నాల్గంశాలలో కెనెడీ ప్రథముడు

న్యూయార్క్, నవంబర్ 9

వచ్చే జనవరిలో అమెరికా అధ్యక్ష పదవిని స్వీకరించనున్న సెనేటర్ కెనెడీ అమెరికా చరిత్రలో నాల్గింశాలలో ప్రథముడని చెప్పవచ్చు.

(1) 43 ఏండ్ల వయస్సుగల కెనెడీ 20వ శాబ్దంలో జన్మించిన ప్రథమ అమెరికా అధ్యక్షుడు (2) వైట్ హౌస్‌ను ఆక్రమించే ప్రథమ రోమన్ కాథలిక్ (3) అమెరికా నౌకాదళంలో పని చేసిన ప్రథమ అధ్యక్షుడు (ట్రైసెండెంట్ రూజ్వెల్టు కొద్దికాలం నౌకాదళములో పనిచేశాడు) (4) కత్తిలేని ఐరిష్ కుటుంబానికి చెందిన ప్రథమ అధ్యక్షుడుగా కెనెడీ ఉంటారు.

ఢిల్లీ వర్గాల్లో సంతృప్తి

నీగ్రోల ఓట్లు నరిగా రానందున ఓటమి పొందినటుల రిపబ్లికన్ల భావన

న్యూయార్క్, నవంబర్ 9

అమెరికా నూతనాధ్యక్షుడుగా డెమోక్రాటిక్ నాయకుడు సెనేటర్ జాన్ కెన్నడీ ప్రస్తుత ఉపాధ్యక్షుడు రిపబ్లికన్ అభ్యర్థిఅగు రిచర్డ్ నిక్సన్‌పై విజయం సాధించడంతో అమెరికాలో 8 సంవత్సరాల రిపబ్లికన్ పరిపాలన అంతమౌతున్నది. రాత్రి 2 30 గంటల వరకు చేరిన వార్తలప్రకారం కెన్నడీకి అధ్యక్షుడుగా ఎన్నిక కావడానికి రావలసిఉన్న 269 ఓట్లకన్న 30 ఓట్లు ఎక్కువే వచ్చాయి.

వెంటనే వాషింగ్టన్ నుండి అంగరక్షకదళం బయలుదేరి వచ్చి మసాచుసెట్స్‌లోని కెన్నడి ఇంటి వద్ద డ్యూటీలో చేరింది.

కెన్నడి గెలుపొందినట్లు నిక్సన్ యీరాత్రికి అంగీకరించాడు. ఇంకా ఓట్లమొత్తం లెక్కింపు పూర్తి కానందున మొదట్లో కెన్నడి విజయాన్ని రిపబ్లికన్ పార్టీవారు అంగీకరించ నిరాకరించారు.

ఈ వార్తను మాస్కో రేడియో ప్రసారం చేస్తూ ఐసెన్‌హోవర్-నిక్సన్ పరిపాలనకు యిది రాజకీయంగా ఘోర పరాజయమని వ్యాఖ్యానించింది.

ఐసెన్‌హోవర్ జనవరి 20 వరకు అధికారంలో ఉంటాడు, ఆ తరువాత కెన్నడీ అమెరికా అధ్యక్ష పదవి స్వీకరిస్తాడు. ఈరాత్రి కెన్నడీని అభినందిస్తూ ఐసెన్‌హోవర్ ఒక తంతి పంపాడు.

ఢిల్లీ వర్గాల సంతృప్తి

కెన్నడీ అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైనందుకు ఢిల్లీ రాజకీయ వర్గాలు సంతృప్తిని వెల్లడించాయి. స్నేహపాత్రుడైన కెన్నడీ ఇండియాకు దీర్ఘకాల భారీ ఋణ సహాయాన్ని గట్టిగా బలపరిచిన వ్యక్తి.

భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి కెన్నడీ వంటి యువకుడు అమెరికా అధ్యక్షతకు ఎన్నికైనందున ప్రపంచ సమస్యలను కొత్త దృక్పథంతో ఆలోచించగలడని ఆశిద్దామనీ అందువల్ల అభినందించుదామనీ అన్నారు.

ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా ప్రపంచ నాయకత్వం యువతరానికి లభిస్తున్నదనీ కెన్నడీ ఇండియాను అర్థం చేసుకున్న స్నేహపాత్రుడనీ అన్నారు.

శ్రీమాన్ రాజాజీ యీ ఎన్నిక పట్ల హర్షం వెల్లడిస్తూ యీయువకుని నాయకత్వాన అమెరికా ప్రపంచ శాంతికి ప్రపంచావగాహనకు తోడ్పడగలదని ఆశించారు.

ఈరోజు మధ్యాహ్నం 3-15 నుండి (భారత కాలమానం) ఓట్ల వివరాలు తెలియడం ప్రారంభించాయి. ప్రజల ఓట్లు కెన్నడీ నిక్సన్‌లకు లభించినతీరు ఇది —

కెన్నడీ —	30864560
నిక్సన్ —	29895866

అంటే 469194 ఓట్లు కెన్నడీ అధికంగా సంపాదించి ఉన్నాడు. ఓట్ల లెక్కింపులోని ఒక దశలో కెన్నడీకి నిక్సన్‌కన్న 20 లక్షల ఓట్లు ఎక్కువక వించాయి. ఈ ప్రజల ఓట్లు ఎన్ని వచ్చినప్పటికీ మొత్తం 537 మంది గల ఎలక్టొరల్ కాలేజీలో 269 ఓట్లు ఎవరికి వస్తే వారే అధ్యక్షుడుగా గెల్చినట్లవుతుంది. కెన్నడీకి 269 కి మించి మరో 27 వచ్చాయి. (రాత్రి 1-30గంటల వార్త).

అందువల్ల నిక్సన్ కూడా కెన్నడీ గెలుపును అంగీకరించడం కెన్నడీ విజయాన్ని గ్రువపరిచింది. ఇంకా ఓట్లు తుది స్వరూపం తెలియలేదు.

రిపబ్లికన్ల ఒప్పుకోలు

కెన్నడీ అమెరికా అధ్యక్ష పదవికి గెల్చినట్లు యీ రాత్రి 9-30 లకు (భారత కాలమానం) రిపబ్లికన్ నేషనల్ కమిటీ అధ్యక్షుడు థర్ స్టన్ మార్టిన్ ఒప్పుకొన్నాడు. నీగ్రోల ఓట్లు ఎక్కువ కానందున యీఓటమి తమఅభ్యర్థికి లభించినట్లయనవాఖ్యానించాడు. అమెరికాలో 17 మిలియన్ల నీగ్రోలున్నారు.

కెన్నడీ ప్రథమ ప్రకటన

ఒక ఫ్రెంచిసాయం దినపత్రిక ఇంటర్వ్యూలో కెన్నడీ తాను క్రుశ్చేవ్‌తో చర్చలకు సిద్ధమేననీ అయితేసుహృద్భావంతోవ్యవహరిస్తామని రష్యాహామీయివ్వాలనీ నేడు అన్నాడు.

అణ్వస్త్ర ప్రయోగాల నిషేధానికి సంప్రదింపులు కొనసాగిస్తాననీ కాని అమెరికా రక్షణకు అవసరమయితే మాత్రం ప్రయోగాలు సాగించగలమనీ కెన్నడీ అన్నాడు. డిసెంబరులో జరిగే నాటో సమావేశానికి తాను కాకపోయినా తనపరిశీలకుడుగా అడ్లాయ్ స్టీవెన్సన్‌ను పంపగలనని కూడా కెన్నడీ అన్నాడు. కెన్నడీ చెప్పిన ఇతరాంశాలు ఇవి:

(1) డాలర్ విలువ తగ్గించను (2) బెర్లిన్‌ను కమ్యూనిస్టులు వశపరచుకోనివ్వను. (3) ఫార్మోజా రక్షణకవసరమైతే క్విమాయ్, మట్సుటీ పులిన్ని కాపాడుతాను

టోకియోలోని హోసెంగి దేవాలయం ప్రధాన పూజారి శ్రీ రెవరెండ్ రిరినకయామా 8 వ తేదీన నాగార్జునకొండ మ్యూజియంను సందర్శించినప్పుడు అక్కడి ఒక నమూనాను తిలకించుతున్నప్పటి ఫొటో.

చైనాతో మధ్యాంతర ఒప్పందం ఉండదు

సరిహద్దువివాదంపై గవర్నర్ల సమావేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవం 9

"ఇండియా, చైనాల సరిహద్దు వివాదం విషయములో చైనాతో మధ్యాంతర ఒడంబడిక కుదుర్చుకోడము అంటూ ఏమీ వీలులేదు" అని ప్రధాని శ్రీ నెహ్రూ యీవేళ గవర్నర్ల సమావేశములో ప్రసంగిస్తూ స్పష్టము చేశారు.

కాంగో సమస్య, ఇండో పాక్ సంబంధాలు, ఐక్యరాజ్య సమితి, అమెరికా అధ్యక్ష ఎన్నిక మున్నగు అనేక అంతర్జాతీయ విషయాలను ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ 75 నిమిషాలు ప్రసంగించారట.

ఇండియా, చైనా సరిహద్దుల్లో ఇండియా వైపు రాకపోకల సౌకర్యాల నిర్మాణము అనుకున్నంతకన్న వేగంగానే సాగుతున్నదనీ ఇక దురాక్రమణలకు పూనుకోడానికి చైనావారికి సాధ్యపడదని ఆశిస్తున్నాననీ శ్రీ నెహ్రూ యీ ప్రసంగములో అన్నారు. ఈసరిహద్దు వివాదములో మధ్యాంతర ఒడంబడిక ప్రసక్తిలేదనీ సమస్య పూర్తిగా పరిష్కారం కావాలనిందేననీ ఆయన వాక్కాడించారని తెలుస్తున్నది.

కెన్నడీఎన్నిక పై వ్యాఖ్య

అమెరికా అధ్యక్షుడుగా జాన్ కెన్నడీ ఎన్నిక వార్తపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారట కూడా. కెన్నడీ ఎన్నికవలన అమెరికా ఆంతరంగిక వైదేశిక విధానాలలో నూతన దృక్పథం ఏర్పడగలదని గత కొన్నేళ్లుగా ఒకగాడిలో పడినడుస్తున్న అమెరికా వ్యవహారాలు కొత్త మలుపు తీసుకోవచ్చునని శ్రీ నెహ్రూ అన్నారు.

అంతకు ముందు విలేఖరులతో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ అమెరికాలోని ఏ పార్టీతోను సంబంధము లేని తాను అమెరికా ఆంతరిక వ్యవహారమయిన అధ్యక్ష ఎన్నికపై వ్యాఖ్యానించేదేమీ లేదని చెప్పి ఉన్నారు.

ఇండో-పాక్ సంబంధాలను గురించిన బహిరంగ ప్రకటనలు ఎలా ఉన్నా ఆ సంబంధాలూ అభివృద్ధిచెందుతున్నట్లే అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారట కూడా.

పంత్ ప్రసంగం

భాషావాద అల్పసంఖ్యాకుల పట్ల ఔదార్యము చూపుతూ వారికెట్టి అన్యాయము జరుగకుండా చూడాలని గవర్నర్ల సమావేశములో హోంమంత్రి శ్రీ పంత్ కోరారు. నేటితో గవర్నర్ల సమావేశం ముగిసింది.

దేశములో శాంతి భద్రతల పరిస్థితి కూడా నేడు సమీక్షించబడింది. రాష్ట్రపతి తన ప్రసంగంలో స్వాతంత్ర్యానంతరం కాల్పుల సంఘటనలను గురించి ప్రస్తావించారట. ఆ ప్రస్తావన దృష్ట్యా ఈచర్చ సాగింది. ఈ సందర్భములో పంజాబ్ గవర్నరు శ్రీ గాడ్గిల్ అకాలీ ఉద్యమముపట్ల తన రాష్ట్రప్రభుత్వ వైఖరిని పూర్తిగా వివరిస్తూ సమర్థించారట.

అస్సాం గవర్నరు శ్రీ నగేశ్ రాష్ట్రి కొండ ప్రాంతాల ప్రజలు ప్రస్తుత భాషా ఫార్ములాతో సంతృప్తిపడలేదనీ నాగా ప్రాంతంలో పరిస్థితి బాగుపడుతున్నదనీ తెలిపారు.

ఒరిస్సా రాష్ట్రంలో ప్రభుత్వ స్థిరత్వం ఆశనమ్మకంగా ఉందని ఒరిస్సా గవర్నర్ అన్నారు.

గుజరాత్ గవర్నర్ మెహిది నవాజ్‌జంగ్ తన రాష్ట్రంలో మద్య నిషేధ నేరాలు అధిక మౌతున్నాయని తెలిపారు.

గవర్నర్లకు ప్రత్యేకాధికారాలిస్తూ రాజ్యాంగాన్ని సవరించే ప్రమేయము ఏమీలేదనే తెలుస్తున్నది.

మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థి మహాసభలో యీనెల 12, 13 తేదీల్లో వనపర్తిలో జరుగుతాయి.

పోర్చుగల్‌కు రెండే మార్గాలున్నవి

సమితి చార్టర్‌ను పాటించాలి లేదా ప్రపంచసంస్థనుండి వైదొలగాలని మీనన్

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 9

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న యిక్కడ సమితి ధర్మకర్తృత్వ సమితి సమావేశంలో ప్రసంగిస్తూ "పోర్చుగల్ వలస ప్రాంతాల విషయమై సమితి చార్టర్ నిబంధనల్ని పాటించాలి, లేదా ప్రపంచ సంస్థను వీడాలి" అని ఉద్ఘాటించారు.

ఇండియా, ఘానా, గినియా, సిలోన్, నేపాల్ నైజీరియా, అఫ్‌గనిస్తాన్, బర్మాలు కలసి ప్రతిపాదించిన తీర్మానముపై ప్రసంగిస్తూ ఆయన అలా అన్నారు,

పోర్చుగల్ వలస ప్రాంతాలు భానిస ప్రాంతాలుగా ఉండి వెనుకబడిపోయినవని ఆయనన్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు నవంబరు 9

ప్రారంభం	81—75
ముగింపు	81—71

పురపాలక సంఘసభ్యుల కాలపరిమితి

3నుండి5సంవత్సరాలకు పెంచుతూ నూతనచట్టం

హైద్రాబాద్, నవం 9

రాష్ట్రిమునందలిపురపాలకసంఘాలకు యికముందు అనుభవజ్ఞులైనవారినే ఎన్నుకోవాలని, పురపాలక సంఘసభ్యుల కాలపరిమితిని 3నుండి 5సంవత్సరాలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిననిర్ణయాలు "ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్ట" రూపంలో నేడు ఆంధ్రప్రదేశ్ అసాధారణ గజెట్‌లో ప్రకటించబడినవి.

ఆంధ్ర, తెలంగాణ ప్రాంతములందు ఆచరణలోనున్న చట్టము లందు సామ్యమునుకల్పించుటకీబిల్లు ఉద్దేశింపబడినది. ఆంధ్రప్రాంతమందలిమద్రాస్ జిల్లా పురపాలకసంఘాల చట్టమును, తెలంగాణప్రాంతమందలి హైద్రాబాద్ జిల్లా పురపాలకసంఘాల చట్టమును రద్దుచేయుటకు పైచట్టములో అవకాశం కల్పించబడింది.

పురపాలక సంఘమందలి 2/3వంతు సభ్యుల అంగీకారబలం లేనిదే విశ్వాస రాహిత్య తీర్మానము ప్రవేశపెట్టగూడదని, ప్రభుత్వం నిర్వహించు వరదనిరోధక చర్యలు మొదలగువానివల్ల లాభంపొందిన యజమానులనుండి ఆస్తిపన్నుపై సర్చార్జి వసూలుచేయాలని ప్రభుత్వానుమతితో ఆంధ్రప్రాంతంలో ఆక్ట్రాయి, ప్రచారపన్ను వసూలుచేయవచ్చునని పైచట్టంలో యుంది.

పోలీసులుగా మహిళల నియామకం

మైసూరు ప్రభుత్వ నిర్ణయం

బెంగ్లూరు, నవంబరు 9

మైసూరు ప్రభుత్వం అనతికాలంలోనే పురుష పోలీసు పోర్సుకు సహాయార్థంగా స్త్రీ పోలీసులను కూడ కొన్ని ప్రత్యేక శాఖలలో నియమిస్తారని ప్రకటించబడింది.

ఈ పథకాన్ని అమలుపరిచే లోపుగా రాష్ట్రంలోని జిల్లా ముఖ్యపట్టణాలలోను, నగరాలలోను కొద్దిమంది స్త్రీ సబ్ ఇన్‌స్పెక్టర్‌లను, 14 మంది హెడ్ కాన్‌స్టేబుల్‌స్‌ను, 18 మంది కాన్‌స్టేబుల్సును ప్రయోగ సూచకంగా నియమించి ఫలితాలెలా వుంటాయో చూస్తారు.

స్త్రీ నేరస్థులను అరెస్టు చేయుట, సోదా చేయుటకు, బాలనేరాలను తగ్గించుటకు, మహిళలు అధికంగా ప్రోగైన ప్రదేశంలో వారిని కంట్రోలు చేయుటకు, రైల్వేస్టేషన్లు, బస్ స్టాండులవద్ద ప్రయాణీకులకు గైడ్సుగా వుండుటకు యీ స్త్రీ పోలీసులు సహాయ పడతారు

పురుషులతో సమానంగా నేడు స్త్రీలకు కూడ జీతభత్యాలుంటాయి. ప్రస్తుతం బెంగ్లాంలో, ధార్వార్, ఉత్తర కెనరా ప్రాంతాలలో, యీ మహిళా కానిస్టేబుల్స్ పని చేస్తున్నారు.

భర్తను కొట్టిన భార్య

ఢిల్లీ మేజిస్ట్రేట్ చే విచారణ

న్యూఢిల్లీ, నవం 9

భర్తను కొట్టినందుకుగాను 22ఏండ్ల శీలాదేవిని, ఆమెతండ్రి అమ్రావ్ సింగ్‌ను మొన్న ఢిల్లీమేజిస్ట్రేట్ రిమాండ్‌లో ఉంచారు

ఈసంఘటన సోమవారంనాడు జరిగింది. శీలాదేవి భర్త జసంత్‌కుమార్ సబ్‌కోర్టులో తమ దాంపత్య జీవిత హక్కును క్రమంగా పొందేటట్టుగా చూడవలసిందని పిటిషన్ పెట్టుకున్నాడు. తను 1951 లో శీలాదేవిని వివాహ మాడాననీ, 8 సవత్సరాల తరువాత తనను విడిచిపెట్టి వెళ్ళినదని అతను తెలియజేశాడు.

అమ్రావ్ సింగ్ మొదటిపర్యాయం కోర్టులో హాజరయినప్పుడు తనను తుపుపట్టిన ఇనుపసుత్తెతో పిటిషనర్ కొట్టాడని తెలియ జేశాడు. అప్పుడు శీలాదేవి తనభర్తను పట్టుకొని కొట్టిందని తేలింది.

ఇంగ్లీషుకున్న స్థానం మారబోదు

ఢిల్లీ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొ॥ సిద్ధాంత ప్రసంగం

హైద్రాబాదు, నవం 9

"ఇండియాలో యీ నాడు ఇంగ్లీషుకున్నస్థానం యికముందు కూడా మారబోదు" అని ప్రొ॥ ఎన్. కె సిద్ధాంత ఇక్కడ అన్నారు.

ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్ 4వ వార్షికోత్సవ సభకు అధ్యక్షతవహిస్తూ ప్రొ॥ సిద్ధాంత పాఠశాలలలో మాతృభాష, హిందీ, ఇంగ్లీషులనేర్పాలన్న త్రిభాషా సిద్ధాంతంపై తానేమీ వ్యాఖ్యానించబోనన్నారు. ఇంగ్లీషు భాష విషయం సహేతుకంగా ఆలోచించాల్సి ఉంటుందంటు శ్రీ సిద్ధాంత భారతీయ భాషలు వాటి సాహిత్యాలను మినహాయిస్తే మిగిలినవిజ్ఞానమంతా ఇంగ్లీషుభాషలోనే ఉన్నదని మర్చిపోరాదన్నారు. అవిజ్ఞానాన్ని సుస్పష్టంగా మనభాషల్లోకి తేవలసిన పాత్రిధాన్యం ఎంతైనాఉందనీ ఇంగ్లీషు స్థాయి దిగనాసిల్లరాదన్న లక్ష్యంతో కృషిచేస్తున్న ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్ అవసరం ఇప్పుడు ముఖ్యంగా ఉందనీ శ్రీ సిద్ధాంత అన్నారు. దేశంలో ఇంగ్లీష్ బోధన మునుపటి అంత విస్తృతంగానూ సాగవలసిందేనని ఆయన అన్నారు.

ఇన్‌స్టిట్యూట్ కృషినిగురించి డైరెక్టర్ ప్రొ॥ ఎ.కె. గోకక్ ప్రసంగించారు. దేశం నలుమూలల నుండి యిందులో 205మంది శిక్షణ పొందినట్లాయనచెప్పారు. కె. జి. బ్యూటన్ స్వాగతాదాలర్పించారు-

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నివాస్

బ్రాహ్మణ భోజన అండ్ కాఫీ హోటల్

యాదగిరిగుట్ట

శ్రీ పన్నాలాల్ పిట్టీచే నేడే ఉ॥ 11 గం॥ ప్రారంభోత్సవం జరుపబడును.

పరిశుభ్రముగా ఆరోగ్యకరమైన పదార్థములతో యాత్రికులకు ఆహ్లాదకరముగాను మరియు అన్ని సౌకర్యములు. గౌరవనీయమైన సేవచేయునట్టి ఉత్తమ హోటల్.

(B. A. P.)

మీ పిల్లలను అదుపులో పెట్టండి

ఒక లేక వారు పుస్తకమును 15 అంగుల ఎడముగా పెట్టి చదువు అభ్యాసముగలవారైన, లేక అధికముగా వంగి వ్రాయువారైన, మరియు దూరపువస్తువులను కండ్లు చిట్లించి చూచువారైన, లేక దీపమును ఎదురుగా పెట్టి చదువు వ్రాయువారైన ఈ పద్ధతుల వల్ల కండ్ల చూపులకు నష్టములు కలుగును. ఇట్టి పిల్లలకు క్యాల్షియం లేక పాలు అధికం వాడండి. మరియు వెంటనే ప నేత్ర పరీక్షకునితోనైన పరీక్ష చేయించండి.

మేనేజర్ షోరూం :

డాక్టర్ లుఖ్మాన్

(నేత్ర పరీక్షకులు)

జనతా ఆప్టిక్స్

నిజాంపాహిరోడ్

ఫోన్ నెం. 5141 హైద్రాబాద్.

స్త్రీలకు పర్దాపర్పాటు కలదు. కంటిబోడు కొను వారితో ఫీజు తీసికొనబడదు.

పమిడిపాడు పంచాయతీ ఎన్నికలలో దౌర్జన్యం

8 మంది ముద్దాయిలకు కఠినశిక్ష విధించుచూ మేజస్ట్రేటు తీర్పు

ఒంగోలు, నవంబరు 9

ఒంగోలు అదనపు ముఖ్య మేజిస్ట్రేటు శ్రీ వి. దశరథ రామిరెడ్డి, ఒంగోలు తాలూకా పమిడిపాడు గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భములో ఎన్నికల అధికారిపై దౌర్జన్యం జరిపినందులకు 8 మందికి కఠినశిక్ష విధిస్తూ తీర్పుచెప్పినారు. అందులో మొదటి ముద్దాయి పి. యల్లయ్య అను వ్యక్తికి ఒక సంవత్సరము కఠినశిక్ష, మరి ముగ్గురు ముద్దాయిలకు, ఒక్కొక్కరికి 9 నెలల కఠినశిక్ష; మిగిలిన ఆరుగురికి ఒక్కొక్కరికి 6 నెలలు కఠినశిక్ష విధించబడినది. మిగిలిన 16 మంది ముద్దాయిలు విడుదల చేయబడిరి.

వాగుబుప్పలపాడు పోలీసువారు 24 మందిపై చార్జి షీటు దాఖలు చేసిరి.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 18-10-59 నాడు పమిడిపాడు పంచాయతీకి స్త్రీ సభ్యురాలిని ఎన్నిక ద్వారా కో-ఆప్షన్ చేసికొనవలసి యున్నది. శ్రీ ఎ. రామారావుగారు ఎన్నికలను జరపించిరి. ఎన్నిక చేతి లెత్తటంద్వారా జరిగినది. మొదటి ముద్దాయి భార్య సుబ్బమ్మకు. మరియొక స్త్రీ, దాసరి కోటమ్మకు సమానముగా చెరి నాలుగు వోట్లు వచ్చినవి పిమ్మట లాటరీ వేయగా దాసరి కోటమ్మ గెలుపొందెను.

ఎన్నికల అధికారి "మినిట్స్" పుస్తకములో 95 వ పేజీలో దాసరి కోటమ్మ గెలిచినట్లు వ్రాసెను. ఎన్నికల అధికారి పుస్తకము పూర్తిచేయకపోవు సమయమున మొదటి ముద్దాయి బల్లమీదనున్న కాగితములు లాగుకొనెను. ఎన్నికల అధికారి మరల ఆ కాగితములు లాక్కొనుటకు ప్రయత్నించెననియు, అందువలన కాగితములు చినిగి చెరిసగము వచ్చెననియు. మరల మొదటి ముద్దాయి ఎలక్షను ఆఫీసరు చేతిలోని "మినిట్స్" పుస్తకము లాగుకొని తన వర్గము వారి సహాయముతో, ఎన్నికల అధికారిని బెదరించి "మినిట్స్‌బుక్" 97 వ పేజీలో తన భార్య సుబ్బమ్మ ఎన్నికలో గెలుపొందినట్లు వ్రాయించడమేగాక, 94, 95, 96 పేజీలు కనబడుట లేదని వ్రాయించినాడనియూ, యీ పైపనులు జరిపించుటకు ముద్దాయిలు అక్రమ సంఘముగా నేర్పడి ఎన్నికల అధికారిని అగౌరవ పరచి, కొట్టినట్లు మేజస్ట్రేటుగారి తీర్పులో పేర్కొనబడియున్నది.

డ్యూరాండ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు

తేదీలో మార్పు

న్యూఢిల్లీ, నవం 9

డ్యూరాండ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు 1960-61 తేదీలు మార్చబడ్డాయని నిర్వాహకసంఘం పత్రికా ప్రకటించింది

నవంబర్ 10వ తేదీన జరుగవలసిన జూనియర్ డ్యూరాండ్ పోటీలు నవంబరు 15వ తేదీకి వాయిదా వేయబడినవి. ఫైనల్ పోటీ నవంబర్ 20 నాడు జరుగనున్నది.

నవంబర్ 16వ తేదీన జరుగవలసిన డ్యూరాండ్ పోటీలను నవంబరు 24వ తేదీకు వాయిదా వేశారు. ఫైనల్ పోటీ డిసెంబరు 22వ నాడు జరుగుతుంది.

అలాగే, జాతీయ గీతం పిలుపునివ్వబోతే, తేదీలుకూడా మార్చబడినాయి.

వార్షిక సం॥ కార్తిక బ॥ సప్తమి తె 6-5 పుష్యమి రా 12-43 ఉ వ 8-41 మొ; 8-29 వరకు (శాలివాహన శకము: 19-8-1882, 1930 నవంబరు 10 గురువారము

"కిరణములభంగిఁ జతురపుఁ బరిజనముల నెందుఁ జొనిపి పదకృత్యంబుల్ నిరతంబును గనుఁగొనుచును దరణి కరణి వెలుఁగుటొప్పు ధరణీశునకున్."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1960 నవంబరు 10

గురువారము

గవర్నర్ల సమావేశము

క్రొత్త ఢిల్లీలో వివిధ రాష్ట్రాల గవర్నర్ల సమావేశము రెండు రోజులపాటు జరిగినది. ఈ విధముగా గవర్నర్ల సమావేశము కొన్ని నెలల కొక పర్యాయము జరుగుట పరిపాటియైనది. ఈ సమావేశాలు ప్రయోజనకరములైనవని చెప్పుటలో యెటువంటి సందేహము లేదు. వివిధ రాష్ట్రాల సమస్యలు యీ సమావేశములో చర్చించి, పరిస్థితులు సమీక్షించబడి, అనేక ముఖ్య నిర్ణయాలు యీ సమావేశాలలో జరుగుచుండును. ఈ గవర్నర్ల సమావేశములో ప్రధాన మంత్రి, ఉప రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు పాల్గొని తగు సూచనలు గావించుచుందురు. ఈసారి జరిగిన సమావేశమును యెప్పటివలెనే రాష్ట్రపతి రాజేంద్రబాబు ప్రారంభించియున్నారు. తమ ప్రారంభోపన్యాసములో రాష్ట్రపతి యీవాడు దేశమును యెదుర్కొనుచున్న సమస్యలను గూర్చి ప్రస్తావించి తెలిపిన అభిప్రాయాలు గమనించదగియున్నవి.

మన రాజ్యాంగము ప్రకారము గవర్నర్లకు హెచ్చు అధికారాలు లేవు. ముఖ్యమంత్రుల సలహా ప్రకారము గవర్నర్లు వ్యవహరించవలసి యుండును. అందుచేత కల్లోల పరిస్థితులు యేర్పడినప్పుడు, పరిపాలనా స్థాయి పతనమైనప్పుడు గవర్నర్లు యేమి చేయవలసియుండునను ప్రశ్న సహజముగా ఉద్భవించినది. కాని గవర్నర్లకు విస్తృతాధికారాలను యిచ్చుట ప్రజాస్వామ్యమునకు విరుద్ధము. ఈ అభిప్రాయమే గవర్నర్ల సమావేశములో ప్రకటింపబడినట్లు వార్తలు తెలుపుచున్నవి. ఈ సత్యమును గమనించదగియున్నది. అయితే గవర్నర్లు తమ రాష్ట్రాలలోని పరిపాలనయందు జరుగుచున్న లోపాలను విస్మరించుటగూడ న్యాయమైన పద్ధతి కాజాలదు. కావుననే యీ విషయమై రాష్ట్రపతికి గవర్నర్లు అప్పుడప్పుడు నివేదికలను పంపి, సమస్యల పరిష్కారమునకు మార్గములు సూచించవచ్చునని యీ సమావేశములో భావించబడినట్లు తెలియుచున్నది. గవర్నర్ల నివేదికల ప్రకారము ముఖ్యమంత్రులకుగూడ పంపవలెనని నిర్ణయించినట్లుగూడ తెలియుచున్నది. మొత్తముమీద పరిపాలనలో కలుగు లోపాలను గవర్నర్లు జాగ్రత్తగా పరిశీలించి, వాని నివారణకు సూచనలు చేయవలెను ప్రతిపాదనను అడ్డుపెంచవలసిన ఆవశ్యకత యేమియును లేదు. రాజకీయాలకు అతీతముగానుండి, దేశ సమస్యలను చక్కగా అవగాహన చేసికొని, అనుభవజ్ఞులైన గవర్నర్ల సలహాలకు తగు ప్రాధాన్యమునీయవలసి యుండునను సత్యము నిర్వివాదాస్పదమైనది. గవర్నర్లు రాజ్యాంగములోని పరిమితులను గమనించి, ముఖ్యమంత్రులకు సలహాలను యిచ్చుటలో అభ్యంతర మేమియును ఉండజాలదు. రాజ్యాంగము ప్రకారము రాష్ట్ర పరిపాలనకు ప్రధాన బాధ్యత ముఖ్యమంత్రిది. ఈ సత్యమును గుర్తించి గవర్నర్లు తమ బాధ్యతలను నెరవేర్చవలసి యుండును. ముఖ్యమంత్రులు మరియు గవర్నర్ల మధ్య సంబంధాలను గూర్చి ప్రజాస్వామ్యయుతమైన సత్సాంప్రదాయాలు యేర్పాటు కావలసియుండును.

ఈ సమావేశములో ఆహార పరిస్థితిపైన చర్చలు జరిగి, సుస్థిరమైన ధరల విధానము యేర్పాటు మూడవప్రణాళికలో జరుగవలెనని సూచింపబడినట్లు, యీ విషయమై ఆహార మంత్రి తమ యేకాభిప్రాయమును ప్రకటించినట్లును తెలియుచున్నది. ఈ సమావేశమును ప్రారంభించిన రాష్ట్రపతి రెండు సంగతులు తమ ప్రసంగములో నొక్కి చెప్పియున్నారు. ఇందులో మొదటిది - పంజాబు, అస్సాం సంఘటనల దృష్ట్యా భాషా విద్వేషాల హానికరమైన పరిణామాలు. ఇటువంటి పరిణామాలను శాశ్వతముగా నివారించు తృప్తికి గవర్నర్ల మార్గదర్శకత్వము మరియు తోడ్పాటు అత్యంత ప్రయోజనకారులు కాగలవు. పరిపాలనా యంత్రాంగమువట్ల ప్రజలకు విశ్వాసమును కల్పించవలెనని రాష్ట్రపతి చేసిన సూచన మిక్కిలి ముఖ్యమైనది. అధికారులలో నైతిక ప్రమాణాలను అభివృద్ధి చేయవలసిన అవశ్యకతను రాష్ట్రపతి నొక్కి చెప్పియున్నారు. సరిహద్దు ప్రదేశాలలో నిరుద్యోగమును ఆర్థిక దుస్థితిని తొలగించవలెననికూడ యీ సందర్భమున రాష్ట్రపతి సూచించియున్నారు. ఈ విధముగా రాష్ట్రపతి గావించిన అమూల్యమైన సూచనలను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు గమనించవలెనని ఆశించుచున్నాము. పరిపాలనా స్థాయి అభివృద్ధి మొదలైన సమస్యల పరిష్కారానికి అనుభవజ్ఞులైన గవర్నర్ల మార్గదర్శకత్వము ఉపయుక్తము కాగలదనియు, దానిని ఉపయోగించుకొనుటలో ముఖ్యమంత్రులు వెనుకాడవలసిన ఆవశ్యకత లేదనియు చెప్పవచ్చును.

పోలండుతో భారతదేశ వ్యాపారాభివృద్ధి

వస్త్ర వ్యాపార ప్రతినిధివర్గం నాయకుని చర్చలు

వార్సా, నవం 9

శ్రీ ఆర్. వి. విల్లా నాయకత్వంలోని భారత వ్యాపార ప్రతినిధివర్గం పోలండ్‌నుండి యింకా వస్త్ర యంత్ర పరికరాల్ని కొనే అవకాశాల విషయమై పోలిష్ ఎగుమతి సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపారు. వస్త్రపరిశ్రమాభివృద్ధి భారతీయ సమితి యీ ప్రతినిధివర్గాన్ని ఏర్పాటుచేశారు.

శ్రీ విల్లా విలేఖర్లతో ముచ్చటిస్తూ పోలండు- భారతదేశాల మధ్య వ్యాపారాభివృద్ధి అనేకావకాశాలున్నవన్నారు.

తూర్పుజర్మనీలో పర్యటించిన తరువాత యిక్కడికి వచ్చిన భారత ప్రతినిధివర్గం నేడు తెల్లోస్లావేకియాకు వెళుతుంది.

గ్రామాభ్యుదయానికి పంచాయతీలే పట్టుగొమ్మలు

ప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డి ఉద్ఘాటన

మెదక్, నవం 9

శ్రీ పిడతల రంగారెడ్డి ప్రణాళికా సమాచార శాఖా మంత్రి మొన్న ఏడవతారీఖున మెదకుజిల్లా దుబ్బాక పంచాయతీ సమితి భవనాలకు శంకుస్థాపన జరిపారు.

తర్వాత మంత్రి శ్రీ రంగారెడ్డి బహిరంగసభలో ఉపన్యసిస్తూ అధికార వికేంద్రీకరణ, పంచాయతీ సమితులు ఏర్పడినప్పటినుండి ప్రజలు గ్రామముల యొక్క అవశ్యకతను గుర్తించాలన్నారు. గ్రామప్రజల సహకారంతో సమితి ప్రతినిధులుతమహృదయపూర్వకంగా గ్రామాభివృద్ధికి తోడ్పడాలన్నారు. పంచాయతీలు, సమితులు, పరిషత్‌లు ప్రారంభించి నప్పటి నుండి అవి చాలా అభివృద్ధి కరమైన పనులను కొనసాగిస్తున్నవనీ, ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పద్ధతిగా జరగాలంటే దీనివలననే జరుగగలదని, యీ పద్ధతం వలన త్వరితగతిని దేశం అభివృద్ధి చెందగలదని తాము ఆశిస్తున్నామన్నారు.

తమతమ స్వగ్రామాలలో ఆధునిక వ్యవసాయపరిక రాలతో ఆహార సస్యోత్పత్తిని వృద్ధిచేయాల్సిందిగా సమితి సభ్యులను కోరారు. గ్రామ పరిశ్రమల ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

సభకు శ్రీ పి. వి. రాజేశ్వరరావు, యిం. యల్. ఏ. అధ్యక్షత వహించారు. శ్రీ ఐ. లింగయ్య. శ్రీ నరసింహారెడ్డిగారలు కూడ ప్రసంగించారు.

విజయవాడలో విజ్ఞానగోష్ఠి

శ్రీ కాళేశ్వరరావుచే ప్రారంభం

విజయవాడ, నవం 9

విజయవాడలో నవంబరు 8న "మహాత్మా" వారపత్రిక ఎడిటర్ శ్రీ కొవ్విడి సూర్యప్రకాశశాస్త్రి జన్మదినోత్సవం సందర్భంగా విజ్ఞాన గోష్ఠి స్థానిక గాంధీ నగర్ ఎస్. కె. పి. వి. హిందూ హైస్కూలు నందు సాయంత్రం 6 గంటలకు జరిగెను.

ఈ గోష్ఠిని ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఎ. కాళేశ్వరరావుగారు ప్రారంభించారు ఉపన్యాస చక్రవర్తి శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు యం. ఏ. గోష్ఠికి అధ్యక్షత వహించారు.

శ్రీ డి. రామచంద్రరావు, కవిచక్రవర్తి శతావధాని విద్వాన్ శ్రీ దోమా వెంకటస్వామిగుప్త, డా॥ వక్కలంచర్ల శతావధి ప్రభృతులు శ్రీ సూర్యప్రకాశరావుకు తమ శుభాశాంతులు తెలిపారు.

శ్రీ కాళేశ్వరరావుగారు తమ ప్రారంభోపన్యాసములో గ్రంథప్రచురణకు సాహిత్యఅకాడమీని స్థాపించడంద్వారా తామేవిధంగా దోహదమొసంగినదీ వివరించారు. భక్తి యోగముగురించి పోతన భాగవతంలోనూ ప్రహ్లాదునిగురించి పద్యములు ఎంతో హృద్యముగా ఆలాపించారు

శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఇండియాఋషులు భారతీయవిజ్ఞానానికి, ఔన్నత్యానికి ఎలా మూలస్తంభాలుగా వుంటూ వచ్చారో వివరించారు.

శ్రీ విద్వాన్ వి. శేషగిరి రాయశర్మ, కె. ఎ. ఎస్. ఆచార్య, శ్రీ మంథానారాయణమూర్తి, డా॥ పి. వి. యల్. నరసింహమూర్తి, సి. భావనారాయణ. యస్. వి. రామచంద్రరావు కె. యస్. యన్. సుబ్రహ్మణ్యం, కె. ఎస్. జి. ప్రకాశ్ ఇంకా పలువురు పండితులూ, కవులూ, పురప్రముఖులు సభకు విచ్చేశారు.

కటారీ పదవీకాలం పొడిగింపు

న్యూఢిల్లీ, నవంబరు 9

పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ కటారీ పదవీ కాలాన్ని మరియొక సంవత్సరానికి పొడిగించినట్లు భారత ప్రభుత్వం నిన్నప్రకటించింది

శ్రీ కటారీ కొద్దికాలం క్రితమే బ్రిటన్, ఫ్రాన్సులలో పర్యటించి వచ్చారు. వీరిపదవీకాలం 1961 ఏప్రిలుతో పూర్తవుతుంది. వారికాలానికంటే నలభైనరోజుల ముందు ప్రత్యేకంగా ఒక యేడాది పాటు పదవీకాలాన్ని పెంచవచ్చును. (పీటిఐ)

అంబర్ పేటలోని నర్సింగ్ ప్రసాద్ థైస్పాల్ తోటలో 10 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరుగుతుంది.

ప్రతిజిల్లాకు ఒకలక్ష సహాయనిధి ఏర్పాటు

వృత్తి కళాకారులు యంత్రాలు కొనేందుకుగాను సాయపడే తలంపు

పటాన్‌చెరువు, నవం 9

వృత్తికళాకారులు తమ వృత్తి వ్యాపారాలు సాగించుకొనేందుకై సహాయకంగా యంత్రాలు కొనుటకుగాను ప్రతిజిల్లాకు లక్షరూపాయల సహాయనిధి ఏర్పాటుచేయగురించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొంటాలక్ష్మణ్ పటాన్‌చెరువులో సహకారసప్తాహ సభలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

వడ్రంగం. కమ్మరం వృత్తులకు చెందిన సహకారసంఘాలకు యిలా యంత్రాలకొనుగోలుకై సహాయం ఇవ్వబడుతుందని ఆయనతెలిపారు.

మెదక్ జిల్లా కేంద్రి సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ వి నరసింహారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. కలెక్టర్ శ్రీ కపూర్, జిల్లా పరిషద్అధ్యక్షులు శ్రీ ఆర్. నరసింహారెడ్డి, కృష్ణమాచారి (ఎం. ఎల్. ఏ) ప్రసంగించారు.

శ్రీ లక్ష్మణ్ సంగారెడ్డిలో జిల్లా పరిషత్తు, పంచాయత్ సమితి సభ్యులు, విస్తరణాధికారుల సమావేశములో కూడా ప్రసంగించారు. ధనవంతులు లఘుపరిశ్రమలకు పెట్టుబడిపెట్రాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆయన కాంగ్రెసు కార్యకర్తల సభలో కూడా మాట్లాడారు.

హరిజనుల యిండ్ల నిర్మాణానికి సహాయం

నిలిపివేసినందుకు అణచబడిన తరగతుల నిరసన

హైద్రాబాద్, నవంబరు 9

నగర అణచబడిన తరగతుల లీగ్ అధ్యక్షుడు శ్రీ బి. ఎం. రాజ్ మరియిద్దరు కార్యవర్గ సభ్యులతోకూడిన ప్రతినిధివర్గం నిన్న సంఘ సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగంను కలసి నగరంలో యిండ్లస్థలాల కొనుగోలు, ప్రభుత్వడబ్బుతో అక్కడ యిండ్లనిర్మాణానికి హరిజనులకిస్తున్న సహాయాన్ని నిలిపివేయడంపట్ల నిరసన తెలిపారు.

ఈనిధిని మురికివాడల నిర్మూలన పథకానికి వినియోగించాలనే నిర్ణయముతో హరిజనులకు సంఘ సంక్షేమ శాఖ యిచ్చేసహాయము నిలిపివేయబడింది. అయితే స్థానిక సంస్థలు యీ విషయమై హరిజనులకు సహాయము చేస్తున్నవి.

చేతివృత్తులే ఉద్యోగ అవసరాల తీర్చగలవు

లోకసభ స్పీకర్ అభిభాషణ

తిరుపతి, నవం 9

భూమిపై జనాభా ఒత్తిడిని తగ్గించాలని వ్యవసాయమే అందరికీ జీవనోపాధినికలిగించలేదని తక్కువఉద్యోగాన్ని పూర్తి నిరుద్యోగాన్ని కుటీర పరిశ్రమలేపరిష్కరించగలవనిలోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ పేర్కొన్నారు.

వీరు ఇక్కడికి సమీపంలోగల పెరుమాళ్లపల్లిలో చేతివృత్తుల సలహా బ్యూరో సమావేశములో పాల్గొన్నారు. చేతివృత్తుల వారంతా సహకార సంఘాలుగా ఏర్పడి సంఘటిత మవాలని ప్రభుత్వం ఆర్థికసహాయాన్ని ఇవ్వగలదని అన్నారు.

సాహితీ వికాస మండలి ప్రథమ ఎన్నికలు

సిద్దిపేట, నవం 9

పై మండలి ఎన్నికలు 6-11-60 సాయంత్రం 5-30 గంటలకు శ్రీ టి. రాజేశ్వరశర్మగారి అధ్యక్షతన జరిగి ఈ క్రిందివిధముగా కార్యవర్గము ఏర్పడినది.

అధ్యక్షుడు వేముగంటి నరసింహాచార్యులు; ఉపాధ్యక్షులు: టి. రాజేశ్వరశర్మ శ్రీ యం. కృష్ణమాచార్యులు. కార్యదర్శి: వారిపురం వేంకట రామయ్య, సంయుక్తకార్యదర్శులు: కె. రాజయ్య, పి. వి. బ్రహ్మయ్య కోశాధ్యక్షుడు చకిలం వాగభూషణము సభ్యులు: వి. కృష్ణమూర్తి, ఎం. నర్సయ్య, తుమ్మకాలరాజం, వి రామచంద్రం, యస్. వేంకటేశ్వరరెడ్డి మద్దివెంకటేశం, ప్రకాశరెడ్డి, జి. రామకృష్ణశర్మ. తదనంతరము చిన్తు నియమావళిపై సభవారిచే ఆమోదింపబడినది.

బస్సు ప్రమాదంలో 9మంది మృతి

ఆజాదు కాశ్మీర్‌లో

రావల్పిండి, నవం 9

ఆజాద్ కాశ్మీర్ ప్రాంతములో మీర్‌పూర్ కోట్లివద్ద జరిగిన బస్సు ప్రమాదంలో 9 మంది చనిపోయారు. 22మంది గాయపడినారు.

రు. 7521 స్వాహా

మునిసిపల్ సరసనధర దుకాణం నుండి

హైద్రాబాద్, నవం 9

మల్లేపల్లిలో మున్సిపాలిటీ నిర్వహించే సరస ధాన్యపు దుకాణంలో పనిచేసే సయ్యద్ రసూల్ షావు నుండి రు. 7521 మేరకు కాజేశాడు. 1960 మే 20వ తేదీన కార్పొరేషన్ ఇనస్పెక్టర్లు ఈ దుకాణపు ఫైళ్ళతనిఖీ చేయగా ఈ వ్యవహారం బయటపడింది.

విషప్రయోగంతో నాయకుని మృతి

ప్యారిస్, నవం 9

ఫ్రెంచి కామరూన్సు తిరుగుబాటు నాయకుడు శ్రీ ఫిలిమ్స్‌మోమి, జెనీవా ఆస్పత్రిలో హఠాత్తుగా మరణించారు.

జెనీవాలోని తమ స్నేహితులతో భోజనంచేసిన ఫలితంగానే శ్రీ మోమి మరణించారు.

పోలీసు కథనం ప్రకారం కొన్ని అసాధారణ పరిస్థితులలో విషం ఇవ్వబడిందని తెలియజేశారు. ఈయన చావుకు మరియొక రహస్య కారణం కొన్ని రహస్య పత్రాలను హోటల్ మేనేజరుకు దాచిపుంచుమని ఇవ్వడం.

భారతదేశంలో పెట్రోలియం సరుకులఉత్పత్తి, వాడకం విధానాలు

చమురు వ్యవహారాల సలహా సంఘం చర్చ

న్యూఢిల్లీ, నవం 9

పెట్రోలు, డీసెల్ నూనెల వాడకము, సరఫరాల విషయంలో సాంకేతిక, రసాయనిక ప్రాధాన్యతలను వినియోగించి, పెట్రోలు డీసెల్ నూనెల వాడకంలోని తేడాలను తొలగించడానికి అత్యవసర చర్యలను తీసుకోవాలని చమురు వ్యవహారాల సలహా సంఘం సిఫార్సు చేసింది. ఆ సంఘ సమావేశం ఇక్కడ జరిగింది- కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ, రవాణా కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ, ఉక్కు, గనులు, ఇంధన మంత్రిత్వశాఖల ప్రతినిధులూ దేశంలోని చమురు ఉత్పత్తి, చమురు శుద్ధి కంపెనీల ప్రతినిధులూగల ఒక సంఘాన్ని నెలకొల్పాలని సూచించబడింది.

ఈ సలహా సంఘం క్రిందటి సమావేశంలో నెలకొల్పిన పారాధ్య సంఘం సమర్పించిన నివేదికను యీ సమావేశం చర్చించింది. దేశంలోని పెట్రోలియం సరుకుల ఉత్పత్తి వాడకం విధానాలను సారాధ్యసంఘం సమీక్షించాలని కూడా సూచించబడింది,

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర గనులు, చమురు వ్యవహారాల మంత్రి శ్రీ కె.డి. మాలవీయ మాట్లాడుతూ, దేశంలో కొనసాగుతున్న సత్వర పారిశ్రామిక పురోభివృద్ధి కృషిదృష్ట్యా పెట్రోలియం సరుకుల వాడకం విధానాన్ని ఆశాభావ దృష్టితో పరిశీలించాలన్నారు. అందుకు సంబంధించిన అనేక ఇతర సమస్యలను దీర్ఘకాలిక దృష్టితో పరిశీలించి సహకార సమన్వయాలతో పరిష్కారమార్గాలను నిర్ణయించాలని కూడా ఆయన సలహా యిచ్చారు.

సమావేశం ప్రారంభంలో శ్రీ ఫిరోజ్ గాంధి మృతికి సానుభావం వెల్లడించి ఆయన మరణంవల్ల అతి విలువైన ఒక సలహాదారుణ్ణి కోల్పోయామని చెప్పి ఆయన స్మృత్యర్థం రెండునిముషాలు మౌనంపాటించారు.

పదిహేనుమంది సభ్యులతోకూడిన యీ సలహా సంఘం యీ సంవత్సరం జనవరిలో నెలకొల్పబడింది. కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ, వాణిజ్యపరిశ్రమల మంత్రిత్వశాఖ, రవాణా కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ, రైల్వేబోర్డు, ప్రణాళిక రచనా సంఘం, చమురు కంపెనీల ప్రతినిధులూ ఆ సంఘంలో సభ్యులుగా వున్నారు.

సమాచారశాఖ పరనాలయం

హైద్రాబాద్, నవం 9

భవన మరమ్మతుల నిమిత్తమై సమాచార, పౌరసంబంధశాఖ (హైద్రాబాద్) సమాచార కేంద్ర పఠనాలయము నవంబర్ 10 నుండి 15రోజుల వరకు మూసియుంచబడునని పైత్రెస్టర్ ప్రకటించారు.

అమెరికా నూతన విదేశాంగ మంత్రి

డేవిడ్ బ్రూస్‌గాని చెస్టర్‌బౌల్స్, అడ్లాయిస్టీవెన్సన్‌లలో ఒకరుగాని కాగలరట

వాషింగ్టన్, నవంబర్ 9

అమెరికా అధ్యక్షపదవికి ఎన్నుకోబడిన జాన్ కెనెడీకి తన మంత్రివర్గంలో విదేశాంగశాఖకు ఎవరిని ఎన్నుకోవాలనే పెద్ద సమస్య ఎదురైనది.

మాజీ గవర్నర్, భారతదేశంలో మాజీ రాయబారి, కాంగ్రెసు సభ్యుడు యీఎన్నికలలో కెనెడీకి విదేశాంగ వ్యవహారాల సలహాదారుడుగాఉన్న చెస్టర్ బౌల్స్, ఇల్లినాయిస్ మాజీ గవర్నర్ 1952,1956 లో అధ్యక్ష పదవికి డెమోక్రటిక్ అభ్యర్థిగా పోటీచేసిన దేశంలోని విదేశాంగ వ్యవహారాల నిపుణుడు అడ్లాయిస్టీవెన్సన్ మాజీఉపవిదేశాంగ మంత్రి పశ్చిమ జర్మనీ మాజీ రాయబారిఅయిన డేవిడ్ బ్రూస్, సెనేట్ విదేశాంగ వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు సెనేటర్ ఫుల్‌బ్రైట్, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు ఈగన్ బ్లాక్ పేర్లు యీసందర్భంలో వినవస్తున్నవి.

బ్రూస్ అయితే బౌల్స్, స్టీవెన్సన్ ఫుల్‌బ్రైట్‌లకంటే రాజకీయచిక్కులలో తక్కువగావపడతాడని నిపుణులు భావిస్తుండటంవలన ఆతడే విదేశాంగ మంత్రి కావచ్చునను కొంటున్నారు. ఐసెన్‌హోవర్ పాలనలో పెద్ద పదవిలోఉన్న కొద్దిమంది డెమోక్రాట్లలో ఆయనొకరు.

పారిశ్రామిక వివాదాలు

హైద్రాబాద్, నవం 9

ఆంధ్ర చేనేత పనివారల సహకార సంఘం లిమిటెడ్ యజమానులకూ, పనివారలకు మధ్య, ఒక ఉద్యోగి వేతనం తగ్గింపు, సస్పెన్షన్ విషయంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిష్కారం నిమిత్తమై గుంటూరులోని కార్మిక వివాదాల న్యాయస్థానానికి నివేదింపబడింది.

ఒంగోలు మెట్రోలీ మోటారు సర్వీసు యజమానులకూ, ఎస్. కె. ఖాదర్ బాషా అనే ఉద్యోగికీ మధ్య, పనినుంచి అతని తొలిగింపు విషయంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిష్కారార్థం పైన పేర్కొన్న న్యాయస్థానానికి నివేదింపబడింది. ఈ వ్యవహారంలో గుంటూరు జిల్లా మోటారు పనివారల సంఘం శ్రీ ఎస్. కె. ఖాదర్ బాషాకు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

కార్మిక సంఘాల నమోదు

నిజాం చక్కెర ఫ్యాక్టరీ తోటపని వారల సంఘం - ఎ. ఆర్. వి. క్యాంప్, అంబయ్ నిజామాబాదు జిల్లా - 1926వ సం. పు భారత కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదు చేయబడింది. ఈ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీయుతులు ఎస్. ఎల్. రామారావు, అబ్దుల్ గఫూరుగారలు వ్యవహరిస్తున్నారు.

వర్తకులకు జరిమానా

1959 ఫసలీ హైద్రాబాదు తూనికలు, కొలమానముల చట్టం నిబంధనలను ఉల్లంఘించిన నేరానికి కరీంనగరం జిల్లా, మెట్‌పల్లి తాలూకా కోరట్లకు చెందిన వర్తకులు శ్రీయుతులు చింతల లక్ష్మయ్య ఉరఫ్ శ్రీరాములు, మురళీధర్‌గారలకు 1960 అక్టోబరు 13వ తేదీన జగిత్యాల మున్సిఫ్ మేజిస్ట్రేటు చెరి రు. 10 ల జరిమానా విధించారు.

పాదునగరులో స్వతంత్రపార్టీ కమిటీ ఏర్పాటు

మహబూబ్‌నగరం, నవం 9

స్వతంత్ర పార్టీ సానుభూతిపరులు మహబూబ్‌నగరం జిల్లా పాద్‌నగర్‌లో అక్టోబరు 31న సమావేశమై శ్రీ కె. నరసింహ శర్మను అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు. శ్రీ నిడదవోలు శ్యామరావు ఉపాధ్యక్షుడుగా, లక్కాకుల వీరప్ప ప్రధాన కార్యదర్శిగా ఒక కార్యవర్గం ఎన్నుకోబడింది.

...—

సింగరేణి కాలరీలలో బొగ్గు ఉత్పత్తి పెరుగుదల

హైద్రాబాద్, నవంబరు 9

సింగరేణి కాలరీలలో 1960 అక్టోబర్ నెల ఉత్పత్తి 2,18,766 టన్నులు గత సంవత్సరం అదే నెలలో ఉత్పత్తి 1,85,718 టన్నులు.

1960 అక్టోబర్ మాసాంతానికి ఉత్పత్తి 20,16,923 టన్నులు. గత సంవత్సరం అదే సమయానికి సాధించిన ఉత్పత్తి 13,44,549 టన్నులు.

ఢిల్లీలో సింహళనౌకా దళాధిపతి

న్యూఢిల్లీ, నవంబరు 9

రాయల్ సీలన్ నౌకాదళం కాప్టెన్ రియర్ అడ్మిరల్ రాయిన్ డెమిల్ ఇక్కడికి విచ్చేశారు; ఆయన రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్యను, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డిని, సింహళ హైకమీషనరును సందర్శించారు.

రాజధానిలో ఉన్న ఐ. ఎన్. ఎస్. "ఇండియా" లో నౌకాదళ ప్రధాన కార్యాలయం ఆయన గౌరవార్థం విందు ఏర్పాటు చేస్తుంది.

అడ్మిరల్ డెమిల్ ఈ దేశంలో 10 రోజులు ఉంటారు. బొంబాయి, లోనావ్లా, కొచ్చిన్‌లోని కొన్ని నౌకాదళ స్థావరాలను పూనాలోని నేషనల్ డిఫెన్సు అకాడెమీని ఆయన సందర్శిస్తారు.

కలకత్తాలో తోటల పారిశ్రామిక సంఘం సమావేశం

జాతీయ ట్రిబ్యునల్‌ను నెలకొల్పాలనే ప్ర

కాశ్మీరి షాల్
రు. 2-50 మాత్రమే

మా నూతన పథకము క్రింద కాశ్మీరి షాల్ సైజు 96"×54" ఎంబ్రాయిడరీగలవి. రు. 2-50 కు మాత్రమే లభించును. పోస్టేజీ దనము వెంటనే వ్రాయండి.

Kashmir Shawl House,
(Durgiana 27
AMRITSAR)

పురుషులకు, ఉలెన్, సిల్క్ రాయన్
మరియు నూలు సూటింగులు,
షర్టింగులు మొదలగునవి నూతన డిజైనులలో వచ్చినవి!
మహమ్మద్ యూనస్ అండ్ సన్స్
అబిడ్ రోడ్, హైద్రాబాద్- (ఆం. ప్ర)
ఫోన్: 5142.
వివిధరకములలో విన్నీ వస్త్రము లభించును.
B. A. P.

గొప్పవేలం అమ్మకము
19-11-1960 శనివారం ఉ॥ 10-00 గం॥
హైకోర్టు నియామకము ప్రకారము రిసీవర్స్- కమ్ కమీషనర్స్ ఉత్తరువు ప్రకారము వేలం జరుపబడుచున్నది.
సుల్తాన్ బజార్ లేగం వైన్ జహీర్ యార్ జంగ్ సి. ఎస్. నెం. 7 of 1958.
సికింద్రాబాద్ మున్సిపల్ హద్దులలో రైల్వే లైన్ సమీపమున కోహి- మౌలాలీకి పోవు సిమెంటురోడ్డుపైన లాలాగూడవద్దగల కీర్తిశేషులైన నవాబ్ మొయినుద్దీన్ దౌలా బాగ్ వేలమునకు గలదు.
8 ఎకరముల భూమిలో 4 అందమైన సింగిల్ మరియు రెండంతస్తుల బంగ్లాలు, మంగళూరు పెంకుతోగల ఒక యిల్లు దీనిలో మంచినీటి బావిగల దానిని ఒకేలాటుగా యెక్కువ పాటదారుపేరను మరియు బంగ్లాలకు ఎదురుగావున్న సిమెంటురోడ్డుపైన సుమారు 1 ఎకరపు భూమి ప్లాటున్నూ విడిగా వేలం వేయబడును.
వివరములకు సంప్రదించండి:
జె. మూసా & సన్స్
ఆక్షనీర్స్, దివాన్ దేవిడి, ఫోన్: 5111.

6 వ సంయుక్త వారము
అశోక్ పిక్చర్స్ కల్పన
అశోక్‌కుమార్, వద్మిని, రాగిణి.
రాయల్
హైద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-00, 6-15, 9-30
కృష్ణా అలంకార్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 6-15, 9-30
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
జగన్ పిక్చర్స్ విడుదల.
Trupix.

నేటిరాత్రి నేటిరాత్రి
పొన్నలూరి బ్రదర్సువారి
కాడెద్దులు ఎకరంనేల
సాగర్ రాజేశ్వర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 6-30 మరియు 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
ఈస్టుఇండియా విడుదల.
(Trupix)

నేటిరాత్రి నేటిరాత్రి
నటరాజ ప్రొడక్షన్స్
కాలాఆధ్మి
అశోక్‌కుమార్, శ్యామ, రాజ్ మెహర, మినోముంతాజ్, జానీవాకర్.
జమ్‌ఖుడ్ మహల్ లిబర్టీ
హైద్రాబాదు హైద్రాబాదు
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30. నేడు 2 ఆటలు: 6-30, 9-30.
(Trupix) —శ్రీ పిక్చర్స్ రిలీజ్ విడుదల.

నేడు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.
లలితా ఫిల్మ్స్
చరణదాసి
దర్శకత్వం: టి. ప్రకాశరావు.
తా: నాగేశ్వరరావు, అంజలి, రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, రమణారెడ్డి.
కమల్- చాదర్‌ఘాట్, ఫోన్: 5336.

12 వ సంయుక్త వారము
పి. వి. వి. యస్. యం. వారి
భట్టి విక్రమార్క
(తెలుగు)

దీపక్ మహల్ అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాదు
నేడు 3 ఆటలు: 6-00, 9-30 గం॥
రాజరాజేశ్వరి- వరంగల్
(Nima) అమర్ పిక్చర్స్ విడుదల.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ
405.4 మీ (740 కిలోసై)
శుక్రవారం, నవంబర్ 11

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని, నారాయణ తీర్థుల వారి తరంగాలు, 7-00 తె-వా, 7-15 వి.ఎస్. ఆనంతరావు: వీణ, 7-40 గాంధీకథ (విజయవాడ నుండి రిలే). 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసారసమాప్తి.
మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (విజయవాడ నుండి రిలే). 1-00 స్త్రీల కార్యక్రమము(హిందీ), 1-30 మీరా పన్సే:ఖయాల్, 1-50 తె-వా, 2-00 సరోద్, వయొలిన్, 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
8-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే). 4-15 ప్రసార సమాప్తి.
సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గాంధీకథ (హిందీ), 7-30 మదరాసు వళై, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 విజయవాడ వళై, 9-45 బి.ఎల్. ధరావ్, మంగళాపాండ్‌చార్; గిత్, భజన్, 10-00 మీరా పన్సే: ఖయాల్, 10-30 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

హయిదరాబాద్-బి
ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వళై, 8-45 ప్రసార సమాప్తి.
మ॥ 12-30 హైదరాబాదు ఎ వళై, 1-00 సంగీత గోష్ఠి: ఎన్. పూర్ణకుమారి, జయలక్ష్మి నారాయణ్, 1-30 హైద్రాబాద్ ఎ వళై, 2-00 వేణువు: నిలయ విద్వాంసుడు, 2-20 వి.ఎస్. ఆనంతరావు: వీణ, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
3 45 హైదరాబాద్ ఎ వళై, 4-15 ప్రసార సమాప్తి.
సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వళై, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 హైద్రాబాద్ ఎ వళై, 9-00 ఆం-వా, 9-15 ఆంధ్రప్రదేశ్‌లో సహకారోద్యమ ప్రగతి- ప్రసంగము యు.వి. గోపాలరావు, 9-30 హైద్రాబాద్ ఎ వళై, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ
857.1 మీ (840 కిలోసై)
ఉ॥ 6-30 సుప్రభోదయం, 6.40 భక్తి రంజని (హైద్రాబాద్ నుండి రిలే), 7 00 తె-వా, 7-15 హైద్రాబాద్ వళై, 7-40 గాంధీకథ, 8-00 ఆం.వా. 8-15 హిం-వా, 9-30 వ్రసార సమాప్తి.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 శిష్టు ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి, 1-30 లలిత సంగీతం, 1.50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.
3-30 శ్రోతలు కోరిన పాటలు, 3.45 మాధ్యమికపాఠశాలకు, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 మద్రాస్ వళై. 9-00 ఆం-వా, 9-15 ఎ. ఇ. ఆర్. వాద్యబృందము, 9-30 వాకటి కావలి సిమ్మా నాటిక రచన: విం జ మూర్తి శివరామరావు, 9-45 శిష్టు ప్రభాకర కృష్ణ మూర్తి శాస్త్రి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

దొంగనుపట్టిన వనిత

పులిమామిడి, నవం 9

31-10-1960 నాడు వగలు 8 గంటలకు మెదకు తాలూకాలోని రామాయంపేట శివారు సంబంధించిన పులిమామిడి గ్రామములో గొర్రె అగయ్య హరిజనుని ఇంటిలో కొమ్మరి వాండ్లు కాళము వసూలుగొట్టి దోయుచుండగా ఇంటి యజమాని కుమార్తె యగు బాలెమ్మ వయస్సు 17 సంవత్సరములు పొలము నుండి ఏదో పని కొరకై ఇంటికి వచ్చినది ఈమె పారిపోయే వారిలో ఒక దొంగను దొరికించుకొని గ్రామస్థులకు అప్పగించినది. గ్రామస్థులంతా గుమిగూడి దొంగనుపట్టుకొని శివారు పురుషులుండగా 8 మంది మొగవాండ్లనుండి విడిపించుకొని పారిపోయినాడు.

లాలాజలపత్ రాయ్ వారోత్సవం

హైద్రాబాద్, నవం 9

నవంబర్ 11 నుండి లాలాజలపత్ రాయ్ వారాన్ని జరుపవలసినదిగా ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి అన్నిప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు ఆదేశాన్ని పంపారు.
ఈ వారాన్ని పురస్కరించుకొని మహిళాసమావేశాలు శిబిరాలు పిల్లల ప్రదర్శనలు కులతత్వంపై చర్చలను ఏర్పాటు చేయవలసినదిగా పి. సి. సి. కార్యదర్శి జిల్లా కాంగ్రెసు సంఘాలను కోరారు.

నెల్లూరువద్ద గూడ్సుప్రమాదం

నెల్లూరు, నవం 9

నెల్లూరు రైల్వేస్టేషన్ దక్షిణంవైపు క్యాబిన్ వద్ద తలమంచినుండి వస్తున్న ఒక స్పెషల్ గూడ్సుబండి పట్టాలుతప్పి నిన్న మధ్యాహ్నం ప్రమాదానికి గురైంది. ఇంజను రైలుకట్టప్రక్కగల పంట కాలువలోకి దొర్లిపడింది, రెండు వాగన్‌లు కూడా పట్టాలు తప్పాయి. గార్డుకు గాయాలు తగిలాయి.

ఆంధ్రప్రదేశ్‌లో

పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవాలు

గుడిపెల్లి

(గుడిపెల్లి కాం దేవరకొండ)లో పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవము పెద్ద స్థాయిలో జరుపబడినది. 5 గం॥ ఉదయం ప్రభాతభేరి స్థానిక పాఠశాల బాలురచే ఊరేగింపు తీయబడినది. తదనంతరము ఝుండావందనము మరియు మిఠాయి పిల్లలకు పంచనైనది. తర్వాత గ్రామ ప్రజలు మరియు విద్యార్థులు కలసి శ్రమదానంగా చేదబావి తీసివారు తర్వాత ఆటలు. బాలురకు యువజనులకు జరుపబడినవి. పాయంత్రం 5 గంలనుండి 6-30 వరకు బహిరంగ సభ శ్రీ ఎస్. రంగారెడ్డి పంచాయతి సమితి అధ్యక్షులు దేవరకొండ గారి అధ్యక్షతన జరుపబడినది.

దస్తూరాబాదు

పంచాయతీ రాజ్యోత్సవము నవంబర్ 1 వ తేదీన దస్తూరాబాద్ మాధ్యమిక పాఠశాల విద్యార్థి బృందము మరియు ఉపాధ్యాయ సంఘం ఉదయము 6-00 గంటలకు ప్రభాత్ ఫేరి జరిపిరి. పూర్వమునుండి విద్యార్థులు పాఠశాలలో నీటికొరతచే బాధపడుచుండుటవలన పాఠశాల ఆవరణలో శ్రమదానమువలన ఒక బావి త్రవ్వ నిశ్చయించి ప్రారంభోత్సవము చేసిరి. సాయంత్రము ఆటలపోటీలు జరుపబడినవి. విశేషలకు బహుమతి ప్రదానము చేయబడెను. ప్రధానోపాధ్యాయుల శ్రీనివరి మాటలతో సభ ముగించబడినది.
1 వ తేదీన ప్రారంభింపబడిన బావిలో 8 వ నవంబర్ పాయంత్రము 9-00 గంటలకు నీరు కనుగొనబడినది.

గంగారం

సుల్తానాబాద్ తాలూకాలోచేరిన గంగారం గ్రామములో ది. 1-11-60 వాడు ఉదయం 6-30 గంటలకు ప్రభాత్ ఫేరీ జరుపబడి విద్యార్థులకు మిఠాయి పంచబడినది. 8 గంటలకు కుల,మత వివక్షతలేక బాల, యౌవన, వృద్ధ, స్త్రీ పురుషులతో సహా తమ తమ పనులు మానుకొని, రాళపోళల సౌకర్యములేని శిథిలావస్థలోనున్న కోటాలకుంట కట్టవద్దకు, తట్టలు, పారలు, గడ్డపారలతో 800 మందికి పైగా, బారులుతీసి, అంచెలు, అంచెలుగా అత్యంత ఉత్సాహముతో శ్రమదానమున కుపక్రమించి, 4, 5 గజముల వెడల్పుతో, 1 న్నర గజము, ఎత్తుతో 3 ఫర్లాంగుల కట్టను 5 న్నర గంటల సమయములో సుమారు 1500 రూపాయల విలువగల కట్ట నిర్మాణమును పురజనులు గావించుకున్నారు. ఈలాంటి కార్యక్రమం ఇదే మొదటిసారి. శ్రమదానపు విలువను ప్రజలు గుర్తించుటకు వాంది ఏర్పడినది.

అల్లాదుర్గం

తేది 1-11-1960 నవంబర్ అందోల్ తాలూకా అల్లాదుర్గం గ్రామమున పంచాయతి రాజ్యము ప్రథమ వార్షికోత్సవమున శ్రీ రాంచంద్రారెడ్డి, దే. బి. ఎ. గారి అధ్యక్షతనములో ఉ॥ 6-30 గంటలకు ప్రభాతఫేరి 7-00 గంటలకు జండావందనము జరిపి, తర్వాత బడిపిల్లలకు మిఠాయి పంచిపెట్టబడెను. తదుపరి 8-00 గంటల నుండి 12-00 గంటలవరకు పంచాయతి సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్థులు గ్రామములో ప్రవేశించే రోడ్డునకు శ్రమదానము చేసిరి. 3-00 గంటలనుండి, 5-00 గంటల వరకు విద్యార్థుల ఆటలపోటీలు జరిపి తర్వాత బహిరంగసభ జరిపిరి.

రాజోలు

వరంగల్లు జిల్లా మానుకోట తాలూకా రాజోలు పంచాయతి కమిటీచే పంచాయతి రాజ్య దినోత్సవము జరుపబడినది. స్థానిక జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థులు గొప్ప వూరేగింపు జరిపిరి. స్థానిక పెద్దలు, ప్రజలు వందలాది సంఖ్యలో పాల్గొన్నారు.
పంచాయతీ కమిటీ కార్యాలయమువద్ద విద్యార్థులకు బాలబాలికలకు మిఠాయిలు పంచబడినవి. ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు సహకార విస్తరణ శాఖోద్యోగిగారి ఆధ్వర్యములో గ్రామ పరిశుభ్రత, మరియు మంచినీటి బావి త్రవ్వకములోను పాల్గొన్నారు.
విద్యార్థులకు ఆటలపోటీలు జరుపబడినవి. సాయంత్రం బహిరంగసభకు శ్రీ టి. పరాంకుశ స్వామిగారు అధ్యక్షత వహించిరి. ప్రధానోపాధ్యాయులు శ్రీ కొంపల్లి ఆంజనేయశాస్త్రిగారు నాటి కాలమునుండి నేటివరకు గ్రామరాజ్య పథకముల వివరించిరి ఉపాధ్యాయులు శ్రీ యల్. మధుసూదన్ రావుగారు శ్రీ జగన్నాధస్వామిగారు, పంచాయతీ అధ్యక్షులు శ్రీ జి. పాండయ్యగారు, ఎ. అప్పయ్యగారు, విశ్వేశ్వర్ గారు శ్రీ యం. వెంకట్రామనర్సయ్యగారు ఉపన్యసించిరి. సాంస్కృతిక కార్యక్రమములో స్థానిక పాఠశాల విద్యార్థులు నాట్య, నాటికల ప్రదర్శించిరి. అధ్యక్షులవారు బహుమతుల పంచిపెట్టిరి.

జెడ్పర్ల

తేది 1-11-60 నాడు బాలబేసిక్ పాఠశాల జెడ్పర్లలో ఈ దిగువ కార్యక్రమము జరుపబడెను. ఈ వారే బాలుర కార్యక్రమములను ప్రారంభించబడినవి. ఇవి తేది 14-11-60 నాటివరకు జరపబడును.
ఉదయము 6-30 గంటలనుండి 8-00 గంటలవరకు జెడ్పర్ల కాపేరమ్మ పేటలో బాలురందరితో ఊరేగింపు జరప బడెను. 8-30 గంటల నుండి 11-30 గంటలవరకు శ్రమదానము జరిగెను. బడి ఆవరణలోగల పాఠశాలని ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి పూడ్చివేసిరి.
మధ్యాహ్నము మూడు గంటల నుండి ఆటలపోటీలు జరిగెను ఆటలు ముగియగనే బహిరంగసభ జరుపబడెను. అందు శ్రీ పి. పురుషోత్తం ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించిరి. బాలురు సాంస్కృతిక కార్యక్రమములను జరిపిరి. అనంతరము అధ్యక్షులు పువన్యసించిరి బాలురకు బహుమతులను పంచిరి.

దుబ్బాక

తేది 1 నవంబర్ 1960 రోజున "పంచాయతీ రాజ్య వార్షికోత్సవ సందర్భముగా" మెదక జిల్లాలోని దుబ్బాక గ్రామంలో ఈ క్రింది కార్యక్రమములు జరుపబడినవి.
ఉ॥ 5-00 గంటలకు గ్రామ యువకులచే, స్కూలు విద్యార్థులచే ప్రభాత ఫేరీ జరుపబడినది.
ఉ॥ 8-00 గంటలకు గాంధీ విగ్రహంవద్ద పంచాయతీ బోర్డు ఆవరణలో శ్రీ ఎస్. వి. వరహారి రావుగారిచే పతాకారోహణ జరిగింది. తర్వాత గ్రామ యువకులు (50) మంది కలసి రోడ్డులేని మురికిగుంటతో నిండియున్న ఒక వాడకు మురికిగుంటను పూడ్చివేసి రోడ్డును శ్రమదానంతో నిర్మించారు.
పిదప మధ్యాహ్నం 12-00 గంటలకు యువజనసంఘ పతకమున శ్రీ బి. ముల్లప్పగారి సహాయత్వములో ఆటల పోటీలు జరుపబడినవి.
సా॥ 8-00 గంటలకు శ్రీ పి. విరాజేశ్వరరావు ఎమ్. ఎల్. ఏ. గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ పి.వి. రాజేశ్వరరావు పోటీలకు బహుమతి ప్రదానం చేశారు. తర్వాత పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ రాం రాజయ్యగారు బోర్డు ఆదాయ వ్యయాలను నివేదికను సమర్పించారు. పిమ్మట శ్రీ జి. రాజయ్య శ్రీ టి. బాలరాజం, శ్రీ నరహరి రావు గారలు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని ఇతర మంత్రుల సందేశాలను వినిపించారు. పిమ్మట శ్రీ టి. బాలరాజం (యువజన సంఘ అధ్యక్షులు) యువజన సంఘ పతాన "దుబ్బాక" గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరాకు ఆటంకాలు, అవరోధాలు లేకుండా తొందరగా కావాలని ఒక మెమోరాండాన్ని సమర్పించారు.

అప్పన్నపేట

అప్పన్నపేట బ్లాక్ అధ్యక్షులు శ్రీ ఆగారెడ్డి మరియు కొలనూర్ మండల్ కాంగ్రెస్ అధ్వర్యములో వెన్నంపల్లి, మంగపేట, కూనవరము, మారేడుగొండ గ్రామాదులలో ప్రజలు అమితోత్సాహముతో పాల్గొని వారి వారి గ్రామాదులలో మిక్కిలి యిరుకుగాయున్న బండ్లబాటలను 88 అడుగుల వైశాల్యము చేసిరి. ముఖ్యముగా వెన్నంపల్లి, మంగపేట ప్రజలు 1-11-60 నుండి 6-11-60 వరకు సుమారు 1000మంది వరుసగా శ్రమదానముచేసి, దాదాపు 2 మైళ్ళ నుట్టిరోడ్డు (88 అడుగుల వెడల్పు, 1న్నర అడుగుల ఎత్తు)తో పెద్దవల్లి మార్కెటుకు పోవునట్టిబాటను నిర్మించిరి.

దెందిచింతపల్లి

తేది 1-11-60 దినమున కాళ్లకుర్తి జిల్లా మహబూబ్ నగరమునకు చెందిన పైగ్రామములోని ప్రజలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో సహా 6-30 గం॥ ప్రభాత్ ఫేరి జరిపి 7-12 వరకు నిర్మాణ కార్యక్రమము పాఠశాల భవన నిర్మాణ మురకై పునాది తీయబడినది. ఆవాడు కనీసము రూ. 60 శ్రమదానము చేసినారు. గ్రామప్రజల ఆదరణవల్ల పాఠశాల విద్యార్థులకు విద్యాపరికరములు కొన్ని పంచాయతీ సర్పంచ్ శ్రీ బి. రాంరెడ్డిగారు బోర్డునుంచి కానుకగా నిచ్చినారు భవన నిర్మాణమునకు శ్రీ మాడిక్కయ్యగుప్త, శ్రీ పి. రంగయ్యగుప్తగారలు చాలాపాటుపడుచున్నారు ఆవాడు పేదవిద్యార్థులకు అన్నదానము తీయించినారు. పేద విద్యార్థులకు ఒకపూట భోజన సౌకర్యములకు కె. అంజారెడ్డి మొ. మాలిగారు ప్రయత్నము చేసినారు. శ్రీవర్షవేది బాలబాలికలకు మిఠాయి పంచినారు. సాయంకాలము 8-0 వరకు బాలబాలికల యువకుల ఆటల పోటీలు జరిపించబడినది. యువకుల్లో ఆయుర్వేద డాక్టర్ శ్రీ సత్యనారాయణగారు అధిక శ్రద్ధవహించిరి. సాయంకాలము 8గంల సమయంలో ప్రజలందరు సమావేశము అయినారు. ఆ సమావేశమునకు శ్రీ పి. రంగయ్య గుప్తగారు అధ్యక్షత వహించిరి.

ఆదుర్రు

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా ఆదుర్రు గ్రామమందు తేది 1-11-60 న ఉదయం 6-30గం॥కు శ్రీ ఇర్కు రెడ్డెయ్యగారిచే పంచాయతీ కార్యాలయమువద్ద జెండా ప్రతిష్ఠ గావింపబడినది. 7 గం॥ నుంచి 8-30 గం॥ వరకు పాఠశాల పిల్లల ఉరేగింపు, తదనంతరము పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడినది.
ఆదుర్రు గ్రామస్థులు 600 మంది కలసి 8-30 గం॥ నుంచి 12-30 గం॥ వరకు రామాలయము నుంచి గోదావరి తీరమువరకు 4 ఫర్లాంగుల రోడ్డును రు. 500 ల విలువగల పనిని శ్రమదానము చేసినారు.
డాక్టర్ నూకల శివరామకృష్ణమూర్తిగారి అధ్యక్షతన మ॥ 8 గం॥కు బహిరంగోపన్యాసము జరిగినది. శ్రీ ఎన్. వెంకటరామశాస్త్రిగారి ప్రార్థనానంతరము, తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎం. విశ్వనాధంగారు అధికార వికేంద్రీకరణ, పంచవర్ష ప్రణాళికలు, పంచాయతీల గురించి దీర్ఘోపన్యాసము గావించిరి.
తదుపరి ఉపరాష్ట్రపతి శ్రీ ఎస్. రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ, కమ్యూనిటీ అభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఎస్. కె. డే గారల సందేశములను కమిటీ కెయిర్మన్ శ్రీ నూకల దక్షిణామూర్తి గారు చదివి వినిపించిరి. పెక్కుమంది ఉపన్యాసాలనంతరము, ఆటలలో గెలుపొందిన పిల్లలకు అధ్యక్షుల వారిచే బహుమతి ప్రదానము గావింపబడినది. రాత్రి 8 గం॥కు శ్రీమతి సీతామహాలక్ష్మి అండ్ సిస్టర్స్, పెద పట్ల మగ్రహారమువారిచే "సుభద్రా పరిణయం" హరికథా కాలక్షేపం జరుపబడినది. పిమ్మట నగరం సమితి అధ్యక్షులు శ్రీ లోళ్ళ సత్యనారాయణ, నగరం బ్లాక్ విస్తరణాధికారి శ్రీ వింజమూరి పరశురాం, బి ఎస్‌సి. గారలకు ఆదుర్రు గ్రామస్థుల తరపున సన్మాన పత్రము సమర్పింపబడినది.

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్

హైద్రాబాద్, నవం 9

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్‌కు వచ్చే సంవత్సరానికి అధ్యక్షునిగా డాక్టర్ రాజబహద్దుర్ గౌర్ ఎం. పి ఎన్నికయినారు.
మిగతా కార్యవర్గం ఈ విధంగా ఉన్నది:- ఉపాధ్యక్షులు ఎన్. జె. పాటర్‌సన్, నారాయణరావు పవర్, ప్రధాన కార్యదర్శి ఎ సుదర్శన్ రావు, సంయుక్త కార్యదర్శి జి. శ్రీరంగారావు, టి. వసంత కుమార్, జి. జి. కె. మూర్తి, కోశాధికారి డి. బ్రహ్మానందమ్.

మోటార్ సైకిల్, రిక్షాఢీకొను

టచేరిక్షా డ్రైవర్ కుగాయాలు

సికింద్రాబాద్, నవం 9

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కెదురుగా నేటి ఉదయం మోటార్ సైకిల్, రిక్షా ఢీకొనుటవల్ల గాయపడిన రిక్షా డ్రైవరును చికిత్సార్థం వెంటనే కె ఇ. యం. వైద్యశాలకు చేర్చారు.

చేవెళ్ళ సమితి ప్రభుత్వోపాధ్యాయుల యూనియన్ కార్యవర్గం

హైద్రాబాద్, నవం 9

చేవెళ్ళ సమితి ప్రభుత్వ ఉపాధ్యాయుల యూనియన్‌కు ఈ దిగువ వారితో కార్యవర్గం ఎన్నుకోబడింది: శ్రీ ఎ-కె- రాఘవాచార్య - ప్రెసిడెంట్, శ్రీ శేషగిరిరావు - వైస్ ప్రెసిడెంట్, శ్రీ ప్రహ్లాద - సెక్రటరీ, శ్రీ వెంకట్రామరెడ్డి - జాయింట్ సెక్రటరీ, శ్రీ పి-సుదర్శన్ రావు-ట్రెజరర్.

నదీజలాల పంపిణీ సమస్యపై వివాదం

1951 ఒప్పందాన్ని పూర్తిగా అమలుజరిపే టట్లు కేంద్రం పూనుకోవాలని విజ్ఞప్తి

వరంగల్, నవం 9

1951లో కృష్ణా, గోదావరినదీజలాల పంపిణీ విషయమై కుదుర్చుకోబడిన ఒప్పందాన్ని పూర్తిగా అమలుజరపాలని భారతప్రభుత్వానికి శ్రీ ఇ. మధుసూదనరావు (ఎం పి.), విజ్ఞప్తిచేశారు.
ఆ ఒప్పందాన్ని తిరుగ తోడడానికి చేసేప్రయత్నాలవలన రాష్ట్రాని కి తద్వారా దేశపురోభివృద్ధికి చాలనష్టం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.
1951 ఒప్పందం ఆయా రాష్ట్రాల అన్నిటి అవసరాల్ని దృష్టిలో ఉంచుకొనేకుదుర్చుకొన్నారు. ఏమైనాస్వల్పమైనసర్దుబాట్లుజరిగి తేఅవిఒప్పందానికి భంగాన్ని కలిగించరాదు. పొరుగు రాష్ట్రాల అభ్యర్థన దురదృష్టకరమయినది, అక్రమమయినది అని ఆయనన్నారు. భారతప్రభుత్వం సాంకేతిక నిపుణుల సహాయాన్ని తీసుకొని గోదావరి నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండోదశకుగాని, సంకల్పిత శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకుగాని నష్టం కలగరాదు. పోచంపాడు ప్రాజెక్టు పూర్తయితే రు. 5 కోట్ల విలువయిన తిండిగింజలు అదనంగా ఉత్పత్తి చేయబడుతాయి. అంటే ప్రతిఏటా రు. 5 కోట్ల విదేశీ మారకం మిగులుతుంది. పోచంపాడు శ్రీశైలం ప్రాజెక్టుల అమలుకు అభ్యంతరం ఉండకూడదు.
మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలు నైతికంగా 1951 ఒప్పందాన్ని అమలు జరపవలసి ఉంది.

నగర వార్తలు

మితవ్యయం

ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ఇటీవల చేసిన ఒక విజ్ఞప్తిని పురస్కరించుకొని తనకుటుంబసభ్యులు 1960 నవంబరు 1 వ తేదీ లగాయతు వివాహం వినియోగాన్ని నెలకు 15 శేర్ల చొప్పున తగ్గించుకోడానికి తీర్మానించుకున్నట్లూ, తాను రోజూ ఒక పూట భోజనం మానివేయడానికి నిశ్చయించుకున్నట్లు సికింద్రాబాదుకు చెందిన పోస్టుమాన్ శ్రీ మొహమ్మద్ అక్బర్ ఖాన్ తెలుపుతున్నారు.

పెన్షన్ల చెల్లింపు

హైద్రాబాదులోని పెన్షన్లచెల్లింపు కార్యాలయపు ఇంఛార్జి అధికారి ఈ విధంగా ప్రకటిస్తున్నారు. పెన్షన్లచెల్లింపునకై ముందుగానే క్లెయిములనుస్వీకరించే పద్ధతి ప్రభుత్వంచే ఆమోదింపబడి 1955 వ సంవత్సరంనుంచి అమలు పరచబడుతున్నది. పురుషుల విభాగములో సర్వీసు పెన్షన్ల చెల్లింపు విషయంలో మాత్రమే యీపద్ధతి అవలంబింపబడుతున్నది. ఈపద్ధతిప్రకారము పెన్షను చెల్లింపు ఉత్తర్వులోని పెన్షనరు తాలూకు భాగం. పెనను చెల్లింపు కార్యాలయములో వుంచబడుతుంది. పెన్షనరు ప్రతినెలా తాను పెన్షను డబ్బు తీసుకునేసమయంలోరాబోయే నెలకు పెన్షనుబిల్లును దాఖలుచేయాల్సి వుంటుంది. దీనివల్ల నిశ్చిత తేదీనడబ్బు చెల్లింపునకు బిల్లును ఆడిట్‌చేయించి సిద్ధంగా వుంచడానికి యీకార్యాలయానికి సులభమవుతుంది. ఈ పద్ధతి సంతృప్తికరంగా కొనసాగుతున్నది. లోగడ జరిగినట్లుగా పెన్షనుడబ్బు పొందడానికి ఆలస్యం జరగదు కాబట్టి పెన్షనర్లకు కూడా సౌకర్యంగావుంది.
ఈవిధానాన్ని 1960 డిసెంబరు 1వ తేదీ నుంచి మరుషుల విభాగములో కంపాస్యునేట్ తదితర చెల్లింపులన్నింటికి అనుసరించడానికి నిశ్చయించబడింది.
1960 నవంబరులో డబ్బుతీసుకునే సమయంలో తమ పెన్షన్ చెల్లింపు ఉత్తర్వులను, పెన్షన్ చెల్లింపు కార్యాలయంలోనే వుంచవలసిందిగానూ రాబోయే నెలకు పెన్షన్‌బిల్లులను ముందుగానే దాఖలు చేయవలసిందిగాను కంపాస్యునేట్, క్యాష్‌గ్రాంట్లు పొందేవారందరినీ కోరడమైనది. పెన్షన్ చెల్లింపు ఉత్తర్వులను దాఖలు చేసిన తర్వాత వారికి డమ్మీకార్డులు ఇవ్వబడతాయి.

"విశ్వనాథ సాహిత్యము"పై వ్యాసరచన పోటీ

ఉస్మానియా విశ్వవిద్యాలయఆర్టు మరియు కామర్సు కళాశాల తెలుగు సారస్వత సమితి ఆధ్వర్యమున ప్రతి సంవత్సరము శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారి సాహిత్యమున కనుబంధించిన ఈవ్యాసరచన పోటీనిర్వహింపబడును. ఉత్తమ రచనలకు ప్రథమ, ద్వితీయ బహుమతులివ్వబడును. ఈ బహుమతులను శ్రీ కె. రాజారెడ్డిగారు (ఆర్టు కళాశాల విద్యార్థి) ప్రతి సంవత్సరము మానమితి పక్షమున నిచ్చుటకు దయతో అంగీకరించారు.
విషయము: ఈక్రిందివానిలోనే దేని ఒక ప్రక్రియనుగూర్చిన వ్యాసమును వ్రాయుట. (ఎ) విశ్వనాథవారి నవలలు. (బి) విశ్వనాథవారి రామాయణేతర కావ్యాలు, (సి) "శ్రీమద్రామాయణ కల్పవృక్షం" నియమములు: (ఎ) ఉస్మానియా విశ్వవిద్యాలయమున కనుబంధించిన కళాశాలలోని విద్యార్థులెల్లరు పాల్గొనవచ్చును. (బి) రచన 25 ఫుల్ స్కేపు పేజీలకుమించరాదు. (ఒకవైపు మాత్రమే వ్రాయవలయును). (సి) ఒకే కళాశాలనుండి ఎందరు విద్యార్థులైనను పాల్గొనవచ్చును. (డి) రచనలు డిసెంబర్ 15వ తేదీవరక

హైద్రాబాద్ హౌసింగ్ బోర్డు

ప్రకటన

ఇందు మూలమున యావన్మందికి తెలియ చేయడమేమనగా, హైద్రాబాద్ హౌసింగ్ బోర్డు 1956 సం॥ చట్టములోని 25వ సెక్షన్ ప్రకారం, పాంచవర్షిక గృహ నిర్మాణ కార్యక్రమములు 1960-61, 61-62 యీ రెండు సంవత్సరములకుగాను నిర్ణయింపబడి, దిగువ ప్రచురించడమైనది.

వీటి విషయములో, ఎవరైనను, ఏలాటి సలహాలుగాని అభ్యంతరములుగాని తెలుపుకోవలసిన యెడల యీ ప్రచురణకు మూడు వారములలోగా హైద్రాబాద్ హౌసింగ్ బోర్డు చైర్మన్‌కు తెలుపవలెను. వాటిని హౌసింగ్ బోర్డువారు పరిశీలించి గృహనిర్మాణ కార్యక్రమములను ప్రభుత్వమునకు పంపకముందే అవసరమైన సవరణలుచేసి తగుచర్య తీసుకోబడును.

సం॥ ఎ. రాఘవ రెడ్డి
చైర్మన్.

హైద్రాబాద్ హౌసింగ్ బోర్డు

గృహ నిర్మాణ కార్యక్రమము. 1960-61 (1-7-60 నుండి 31-3-61 వరకు)

వరుస నెం.	గృహ నిర్మాణముయొక్క కార్యక్రమం జరుపుపథకం యొక్క వివరములు	పథకము యొక్క వివరములు	అంచనా మొత్తం (1-7-60 నుండి 31-3-60 వరకు)	పథకమునకగు ఖర్చు యేవిధముగాభరించబడుట	రిమార్కులు
1	2				
1.	హైద్రాబాదు నగరం.	క్రొద్ది ఆదాయ వర్గపు గృహ నిర్మాణ పథకము.			
		శేషించిన స్కీములు			ముకరంజాగ్
		1. వివిధ ప్రదేశములలో 500 యిండ్లు కట్టుట.	22,000	80% కేంద్రప్రభుత్వ అప్పు 20% ఆంధ్రప్రభుత్వ గ్రాంటు	అక్బర్ బాగ్ మల్లేపల్లి పురానిహవేలి
		2. మల్లేపల్లిలో100మూడుగదులఇండ్లు.	1000		పంజగుట్ట
		3. మల్లేపల్లిలో 175.	201000		దూల్‌పేట
		4. బంసీలాల్ బాగ్‌లో 30 రెండు గదుల యిండ్లు.	7000		యూరన్నగుట్ట
		5. సికింద్రాబాద్ లో 73 ఇండ్లుకట్టుట (69 రెండు గదులవి 3 మూడు గదులవి.)	3,14,000		బారాగల్లి వగైరా
		కొత్త స్కీములు.	5,45,000		
		లేవు.			
2.	4.	ముఖ్య ప్రదేశ నిర్మూలన పథకము			
		శేషించిన స్కీములు		50% కేంద్రప్రభుత్వ అప్పు	
		1. 204 ఒక్క రూము ఇళ్ళు	60,000	25% కేంద్రప్రభుత్వ సబ్సిడీ	
		200 ఇటిజాగాలను అభివృద్ధి పరుచుట. (యాకుత్ పురంలో)		25% ఆంధ్రప్రభుత్వ సబ్సిడీ	
		2. 48 రెండు రూముల ఇళ్ళు దోమలగూడలో కట్టుట	20,000		
		క్రొత్త స్కీములు	80,0000		
		లేవు.			
3.	హైద్రాబాద్ నగరం.	మధ్య తరగతి ఆదాయవర్గపు గృహ నిర్మాణ పథకము.		జీవితభీమాసంస్థనుండి అప్పు (ప్రణాళికకు సంబంధించినదికాదు)	అడ్డిగమెట్, ప్రేమ్ నగర్, మారేడ్ పల్లి, ముషీరాబాద్ బంజారా హిల్ ప్రదేశములలో యిండ్లు కట్టుట.
		శేషించిన స్కీములు			
		లేవు.			
		క్రొత్త స్కీములు			
		160 యిండ్లు కట్టుట.			
4.	4.	భూమిని అభివృద్ధి పరచు పథకం.	40,00,000	కేంద్రప్రభుత్వం ఆదేశించిన పథకములో ప్రణాళికల నుండి అప్పు.	భూములను లేదా జాగాలను సంపన్నదింపులద్వారా కొనుటకు వాటిని నిర్ణయించుటకు చర్య తీసుకోబడుచున్నది.
		శేషించిన స్కీములు	40,00,000		
		లేవు.			
		క్రొత్త స్కీములు			
		భూమిని కొని అభివృద్ధిపరచుట	5,00,000		
			5,00,000		
5.	4.	అద్దెయిండ్ల పథకము		జీవిత భీమా సంస్థ నుండి అప్పు.	పంజగుట్ట హైట్స్ క్యాంపు నందు కట్టవలెనని ఏర్పాటు.
		శేషించిన స్కీములు			
		లేవు.			
		క్రొత్త స్కీములు			
		80 మూడు రూముల ఇళ్ళు 25 రెండు రూముల ఇళ్ళు కట్టుట.	1,2,00000		
6.		పూర్వపు సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు అభివృద్ధిపథకములో ఉద్దేశించిన భూములు యిండ్లను సేకరించుట	4,28,000	ఆంధ్ర ప్రభుత్వ గ్రాంటు	యీ మొత్తం ఇంతకుముందు సిటీ ఇంప్రూవ్‌మెంటు బోర్డు ఆధ్వర్యాన అభివృద్ధి పథకములో చేర్చబడిన యిండ్లు, భూములు, కొనుగోలు వ్యవహారములో కొంత వరకు మిగిలిన ఖర్చు యిందునుండి భరించబడును.

సం॥ ఎ. రాఘవ రెడ్డి

గృహ నిర్మాణ కార్యక్రమము 1961-62

(1) క్రొది ఆదాయవర్గపు గృహనిర్మాణ పథకము

1.	హైద్రాబాద్ నగరం	శేషించిన స్కీములు		
		హైద్రాబాదులో కట్టబడు యిండ్లు		
		క్రొత్త స్కీములు.		
		హైద్రాబాదు నగరములో 98/3 గదుల ఇండ్లు. మరియు 66/రెండు గదుల ఇండ్లు కట్టుట.	9,47,000	80% కేంద్రప్రభుత్వ అప్పు
2.	విశాఖపట్నం	5/ రెండు గదుల ఇండ్లు కట్టుట	98,000	20% రాష్ట్రప్రభుత్వ గ్రాంటు
3.	కరీంనగర్	3/ రెండు గదుల ఇండ్లు కట్టుట	24,000	
4.	అదిలాబాద్	2/ రెండు గదుల ఇండ్లు కట్టుట	16,000	
5.	అహిబాబాద్	3/ రెండు గదుల ఇండ్లు కట్టుట	24,000	
			12,70,000	

1.	హైద్రాబాదు నగరం	2. ముఖ్యప్రదేశ నిర్మూలన పథకము		
		శేషించిన స్కీములు. హైద్రాబాదు	66,800	50% కేంద్ర ప్రభుత్వ అప్పు 25% కేంద్రప్రభుత్వ సబ్సిడీ
		నగరములో క్రొత్త స్కీములు- లేవు.	66,800	25% రాష్ట్రప్రభుత్వ సబ్సిడీ

మెసర్స్ కల్యాణ్‌సూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, నవంబర్ 9
(క్వింటల్ ధరలు)

	రు.	న.	రు.	న.
వానకరాంబు	54	80	62	50
గర్కలు	43	75	47	80
పాలకుంబు	57	60	61	10
24 నంబర్లు	65	20	67	90
బంగారుతీగెలు	58	90	66	10
గుజ్జలు	61	60	68	80
గొట్టెనియ్యం	42	80	43	75
కుమరనియ్యం	58	90	60	75
దొడ్డు నియ్యం	50	10	51	90
పెంబర్లు కొ॥	52	80	60	70
పాంబర్లు				
క్రొత్త పాంబర్లు	64	30	74	10
మూకలు	34	10	46	15
వరంగల్ పాం॥				
బన్సిగోధుమలు	60	75	65	19
పప్పులు	64	30	66	00
కందులు పెద్దవి కొ॥	45	55	48	25
కందులు చిన్నవి కొ॥	39	30	41	97
మినుములు	42	87	46	44
పెసలు	46	25	48	50
శెల్లం	38	00	42	00
పెసర్లు కొ॥	42	62	45	55
తెల్లజొన్నలు	44	35	47	88
పసర్లు జొన్నలు	36	25	37	12
మిరపకాయలు	120	00	212	00
పసుపు	108	00	108	00
ఉల్లిగడ్డ కొ॥	18	00	28	75
చింతపండు కొ॥	50	00	102	00
నల్ల పులుపలు	87	50	89	00
తెల్లపుప్పులు	95	00	111	00
పల్లీలు	87	50	53	50
పెద్ద కందిపప్పు	66	98	69	66
చిన్న కందిపప్పు	58	00	60	75
శెనగపప్పు	55	3	56	26
పెసరపప్పు	58	00	60	75
మినుపపప్పు	63	41	65	19
అముదాలు	67	00		
బంతిపండి	41	97	42	87
ఇలాతికాయ చి॥	70	00	72	00
యెర్రమప్పులు	100	00	102	00
పల్కుమూటె	195	50		
యెర్ర కొబ్బర్లు				
అల్లం	50	00	55	00
యెల్లిగడ్డ	35	00	55	00
(10 కిలో గ్రాములు)				
పత్తిగింజలు చిన్నవి కొ॥	31	28	38	00
శర్బతి గోధుమలు	65	19	69	66
యెర్ర గోధుమలు	52	50	50	00
బంతిపప్పు	38	40	39	80
ధనియాలు	111	00	118	00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

జపాన్‌లో 20వ తేదీన ఎన్నికలు

ఉద్ధృతంగా ఎన్నికల ప్రచారం

టోకియో, నవం 9

జపాన్‌లో నవంబర్ 20 వ తేదీన జరుగనున్న జనరల్ ఎన్నికలకు తీవ్రమయిన ప్రచారం కొనసాగుతున్నది. గత నెల 24వ తేదీన 467గురుసభ్యులు గల జపాన్ దిగువసభ రద్దు చేయబడినది. ద్వితీయ ప్రపంచయుద్ధం తర్వాత జపాన్‌లో ఎన్నికలు జరగనుండటం యిది ఎనిమిదవసారి.

1958 ఏప్రిల్‌లో కిషి మంత్రివర్గం జపాన్ దిగువసభను రద్దుచేసినది. ఈ ఎన్నికలభేరీలు ప్రస్తుతం జపాన్‌లో అధికారంలోగల ఇకెడా ప్రభుత్వం మరియు అది అనుసరించేవిధానాలపై ప్రజలకు ఏ మేరకు విశ్వాసం ఉన్నది జపాన్ అమెరికాతో చేసుకున్నరక్షణ ఒప్పందంపై ఎట్టి అభిప్రాయాన్ని కల్గి ఉన్నది వివరం చేయగలవు.

కాగితం ఉత్పత్తిలో 200 శాతం అభివృద్ధి

తృతీయప్రణాళికాకాలంలో సాధించవయ్యెను

మద్రాసు నవం 9

తృతీయ ప్రణాళికాకాలంలో దేశంలో కాగితంఉత్పత్తిని 200శాతం పెంచాలని భారతప్రభుత్వం తలపెట్టింది.

పైఉత్పత్తినిసాధించుటకు దేశంలో ఎక్కువ కాగిత కర్మాగారముల స్థాపించు అవకాశాలనుగురించి భారత ప్రభుత్వం, అమెరికా దేశ కాగితపు ఉత్పత్తి సంస్థతో సంప్రదించుచున్నది. అట్టికర్మాగారములలోకొటి మద్రాస్ రాష్ట్రమందలి తిరునల్వేలిలో స్థాపించబడవచ్చు.

పార్సన్స్ విట్టిమోర్ సంస్థ, మైసూర్ రాష్ట్రమందలి మాండ్యలో 35టన్నుల కర్మాగారస్థాపనకు 50 లక్షల డాలర్లు, బ్లాక్ క్లాసన్ కంపెనీ మద్రాస్ రాష్ట్రమందలి ఈరోడ్‌లో 60టన్నుల కర్మాగారాన్ని స్థాపించుటకు 75 లక్షల డాలర్లు యివ్వ యిదివరకే అంగీకరించినది. మాండ్య కర్మాగారం 1961 మధ్యలో, ఈరోడ్ కర్మాగారం 1962లో ఉత్పత్తి వారంభిస్తాయి.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, నవం 9

బంగారం	185.00
ఆర్నోక్ ఛిప్స్	185.15
నవరత్న	88.50
వెండి 100 తు॥	225.50
చిల్లర	2.23

మోటార్ యూనియన్ ప్రధానకార్యదర్శి అరెస్టు

తనపై దౌర్జన్యం జరిపించిన ఒకప్రజాప్రతినిధి అరెస్టుకూడా

హైద్రాబాద్, నవం 9

హైద్రాబాద్ మోటార్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఖుర్షీద్ హసన్‌ను మెసర్స్ సుందర్‌లాల్ కంపెనీ అను మోటార్లసంస్థకుచెందన శ్రీతోకాలాల్ అను వాతనిని నేడు పోలీసులు అరెస్టు చేశారు.

యూనియన్ సభ్యుడొకడు వాయిదాల పద్ధతిపై ఒకకారు సుందర్‌లాల్ కంపెనీవద్ద తీసుకొని తర్వాత డబ్బు కట్టలేకపోయాడు; కారు మళ్ళీతీసుకుంటామని కంపెనివాళ్లు తెచ్చినప్పుడు దాన్ని ఖుర్షీద్‌హసన్ ఇంటిఆవరణలో ఉంచాడు. కంపెనీతరపున మూడు లారీలపై కొందరు వచ్చి ఖుర్షీద్ హసన్‌పై దౌర్జన్యంజరిపి కారుతీసుకుపోబోతుండగా ఖుర్షీద్‌హసన్ ఇంటిలోకివెళ్ళి తన తుపాకితెచ్చి గాలిలోకి కాల్చి మూకను వెళ్ళగొట్టాడు.

(యు. ఎన్. ఎస్.)

శిశువును కని హత్య చేసిన విధవ?

నాగర్‌కర్నూల్, నవంబరు 9

నవంబరు 5న నాగర్ కర్నూల్ తాలూకా పెద్దకొత్తపల్లి గ్రామంలో అప్పుడే జన్మించిన ఒక శిశువును తల్లి చంపి ఒక బావిలోవేసినట్లు యిచ్చటికి సమాచారమందింది.

బావిలో తేలాడుచున్న శిశువశవం చూచి పోలీసు విచారణ చేయగా యిచ్చటనుండి ఒక గర్భిణీవిధవ పై గ్రామమునకు వెళ్ళి తమ బంధువులతో ఉండేదని తెలిసింది. ఆమెయే శిశుహత్య చేసినట్లుగ అనుమానించి పోలీసులు విచారణ సాగిస్తున్నారు.

సెంట్రల్ రైల్వే
టైమ్ టేబిల్స్ మార్పు

సెంట్రల్ రైల్వేలోని రైళ్ళ వేళల్లో 1-4-1961 నుండి చేయబోయే మార్పులకు ఇంక్షన్ స్టేషనులవద్ద కనెక్షనులు, రైళ్ళ వేళలలో మార్పులకు ప్రజలనుండి సలహాలు కోరబడుచున్నవి. సలహాలకు సంబంధించిన ముఖ్యకారణములను వీలైనంత త్వరలో అందజేయగలరని కోరుచున్నాము. సలహాలను చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే బి.టి. బొంబాయి మరియు డివిజనులకు సంబంధించిన సూపరింటెండెంట్‌లకు 25-11-61లోపున అందజేయవలెను. సంపజడేకవర్లు/ ఉత్తరముల పైన "రైళ్ళ వేళల మార్పుకు సలహాలు" అని వ్రాసి పంపవలెను.

బొంబాయి, సికిందరాబాదు ప్రాంతాలలోని సబర్బన్ రైళ్ళకు సంబంధించిన సలహాలను వాటికి సంబంధించిన డివిజనల్ సూపరింటెండెంట్లకు అందజేయవలెను.

హైద్రాబాద్ పీయుసి
(హైద్రాబాద్‌లో వేళ మార్పును గమనించండి)
మీ బాధల నివారణ కొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు నెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, బుద్ధిమాంద్యం, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగుదీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైద్రాబాదు నందు
ప్రతి నెల 10 వ తేదీ
(ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-0 గం॥)
తాజ్‌మహల్ హోటల్,
కింగ్‌కోఠిరోడ్.
(ఫోన్: 5591)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతశాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

అలహాబాద్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం: 1865

చార్టర్డ్ బ్యాంకుకు అనుబంధించబడినది.

అధికారపు మూలధనము
రు. 1,00,00,000
చందా మూలధనము
రు. 60,00,000
చెల్లించబడిన మూలధనము
రు. 45,50,000
రిజర్వుఫండ్-
రు. 1,08,00,000

హెడ్డాఫీసు: కలకత్తా
14, ఇండియాఎక్స్ఛేంజి ప్లేస్
హైద్రాబాద్ ఆఫీసు:-
జవహర్‌లాల్ నెహ్రూరోడ్.

అనుకూలమైన పద్ధతులపై ఫిక్స్‌డ్ మరియు సార్టుటరమ్ డిపాజిట్లు అంగీకరించబడును.

సేఫ్ డిపాజిట్ లాకర్లు లభించును.

ఎమ్. జి. మాక్‌లారెన్
జనరల్ మేనేజర్

SABA.

రేపు సా॥ 3-30 నుండి విడుదల
పీపుల్ పిక్చర్స్ సమర్పించు

ఏర్ మెయిల్

తా: రంజన్, మాలిని, రాజకపూర్, జ్యోతి (మద్రాస్ సిస్టర్స్)
కళికల అండ్ మాల.

దర్శకత్వం: పటేల్
సంగీతం: శార్దూల్ క్వాత్ర

యాకుత్ మహల్ హైద్రాబాదు
తాజ్ మహల్ హైద్రాబాదు
మరియు మోహన్- నిజామాబాద్
(Trupix) —జనరల్ ఫిలిమ్ ఏజన్సీస్ విడుదల.

రేపు సా॥ 3-30నుండి మహత్తరమైన విడుదల!

శాస్త్రీయమైన పాటలు, కన్నులపండువైన నృత్యములతో నిండిన మహత్తర పౌరాణిక గాథాచిత్రము

ప్రభా పిక్చర్స్

శ్రవణ్ కుమార్

తా: అనంత్‌కుమార్, నళినీజైశంకర్, అచలనిహాదేవ్, ఎస్. కె ప్రేమ్, సుందర్, బి. ఎమ్. వ్యాస్, యశోధరభట్టు.

దర్శకత్వం: శరద్ దేశాయ్
సంగీతం: శివరామ్

జమ్ ఖుద్ మహల్- హైద్రాబాదు
(Trupix) —జనరల్ ఫిలిమ్ ఏజన్సీస్ విడుదల.

రేపు సా॥ 2-30 నుండి గొప్ప విడుదల

పవిత్ర యాత్రాస్థలమైన పూరిక్షేత్రము లోని భక్తుని మహత్తర పౌరాణిక గాథాచిత్రము

జి. వి. ఎస్. ప్రొడక్షన్స్

భక్త రఘునాథ్

(పూరి జగన్నాథ్ మాహాత్మ్యం) (తెలుగు)

తా: జమున, సూర్యకాంతం, కాంతారావు, నాగయ్య, రేలంగి మరియు ఎన్. టి రామారావు

దర్శకత్వం: సముద్రాల.
సంగీతం: ఘంటసాల.

కమల్ హైద్రాబాద్
చిత్రా నిజాంబాద్
లక్ష్మి వరంగల్

(Trupix) —మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd At the Golkonda Printing Press Hyderabad (A.P.)